# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

సోమవారం 6, మార్చి, 2023 16 పేజీలు


## సీఎం కేసీఆర్ పాలనలోనే మహిళలకు మహర్దశ



మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు 16లో..

## నిధుల లేమితో
# పనులు ఢీలా!



2 లో..

**చేసిన పనులకు బిల్లులు అందక సతమతమౌతున్న ఉద్యోగులు**

**గ్రామాల్లో తిరుగకుండా ఉద్యోగుల నరకయాతన**

**జిల్లాలో సుమారు రూ.8కోట్ల పనులు చేసినా నిధులు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్న వైనం**

**వెంటనే అటవీశాఖకు నిధులు విడుదల చేస్తేనే కూలీల ఇక్కట్లు తప్పవు..**

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి

చేసినా పనులకు బిల్లులు రాకా గ్రామాల్లో తిరిగేందుకు అటవీశాఖ అధికారులు గందరగోళంగా ఇబ్బందులు పడుతున్నారు. వివరాల్లోకి వెలితే..జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో అటవీశాఖ ఉద్యోగులు కంఫా ఫండ్స్ కింద అటవీశాఖ ఆధ్వర్యంలో ప్రతి ఏడాది మాదిరిగానే చేస్తున్న అటవీ అభివృద్ధి పనులకు సకాలంలో బిల్లులు రాకపోవడంతో అటవీ ఉద్యోగులు గ్రామాల్లో తిరుగలేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారు.



## పంట నష్ట పరిహారానికి
# రాజకీయ గ్రహణం

**దేవుడు వరమిచ్చినా పూజారి కరుణించని వైనం**

**కలెక్టర్ అకౌంట్లో మూలుగుతున్న రూ.17 కోట్లు**

నర్సంపేట, ప్రభాతవార్త

ఏనిమిదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ఎప్పుడురాని పంట నష్టపరిహారం గత సంవత్సరం వడగండ్ల వానకు నష్టపోయిన రైతులకు పరిహారం మంజూరి కాగా అట్టి నష్టపరిహారం మాత్రం ఇంకా రైతులకు అందడం లేదు. ప్రభుత్వం ఏడాది తర్వాత నష్టపరిహారం నిధులు మంజూరి చేస్తూ ఉత్తర్వులు జారీ చేయగా అట్టి నిధులు మంజూరై నెలలు గడుస్తున్నప్పటికి జిల్లా కలెక్టర్ అకౌంట్లోనే ఉండిపోయాయి. 2లో...

## గిరిజనేతరులకు
# పట్టాలు లేనట్లే



2 లో..

**2014 వరకు సాగులో ఉన్న గిరిజనులకే పోడుపట్టాలు**

ప్రభాతవార్తప్రతినిధి, మహబూబాబాద్ :

ఏజెన్సీలోని గిరిజనులు పోడు చేసుకుని బతుకుబండిని లాగిస్తుండగా దివంగత నేత వైఎస్ సియంగా ఉన్న సమయంలోనే అటవి హక్కుల చట్టం కేంద్రం తీసుకువచ్చి 2005లోపు పోడు సాగులో ఉన్నవారందరికి పోడు పై హక్కుపత్రాలు ఇస్తామని చెప్పి ఇచ్చారు. కాని ఇంకా లక్షలాది ఎకరాలు గిరిజనులకు ఇవాల్సిఉండగా వైఎస్ ప్రమాదంలో మృతిచెందడంతో పంపిణీ ఆగిపోయింది. అటు తర్వాత తెలంగాణ ఉద్యమం ఉదృతం కావడం 2014లో కొత్తరాష్ట్రం ఏర్పడటం బిఆర్ఎస్ ఆదికారంలోకి రావడం జరిగినా, పంపిణీ జరగలేదు దీంతో పోడు పోరు ఉదృతం కావడం చివరికి అధికారపార్టీ నేతలను కూడా గిరిజనులు నిలదీయడంతో తప్పని సరి పరిస్థితికి ప్రభుత్వం నెట్టబడింది. 2018లో జరిగిన ఎన్నికల సభలో సీఎం కెసిఆర్ గిరిజనులకు పోడుపై హక్కుకల్పిస్తామని చెప్పి ఆధికారంలోకి వచ్చినా అమలు చెయ్యలేదు.

## నెత్తురోడిన జాతీయ రహదారులు



16లో..

**వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఒకరు మృతి... ఐదుగురికి తీవ్రగాయాలు**

మరిపెడ, మార్చి 5, ప్రభాతవార్త : మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని రెండు జాతీయ రహదారులు నెత్తురోడ్డాయి. ఈ రెండు జాతీయ రహదారుల్లో ఆదివారం జరిగిన వేర్వేరు రోడ్డు ప్రమాదాలో ఒకరు మృతిచెందగా, ఐదుగురికి తీవ్రగాయాలైయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మున్సిపాలిటీ పరిధికి చెందిన అయ్యప్పస్వామి ఆలయం సమీపంలో చొప్లాతండాకు చెందిన బోడ లాలు బైక్‌మీద సాయత్రం మరిపెడకు వస్తున్నాడు.

## డెడ్‌బాడీలను మాయం చేసే
# చిల్లర సంస్కృతి ఈ ప్రభుత్వానిది



2 లో..

**సిట్టింగ్ జడ్జితో విచారణ చేయాలి**

**ప్రీతి కుటుంబ సభ్యులకు బండి సంజయ్ పరామర్శ**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

మెడికో ప్రీతి ఆత్మహత్య ఎలా జరిగిందో ఇంతవరకు ప్రభుత్వం ఎందుకు బయటపెట్టడం లేదో చెప్పాలని, అలాగే డెడ్‌బాడీలను మాయం చేసే చిల్లర సంస్కృతి ఈ ప్రభుత్వానిదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కోరారు. ఈఘటనపై సిట్టింగ్ జడ్జితో విచారణ నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆదివారం జనగామ జిల్లా కొడకండ్ల మండలం మొండ్రాయి గ్రామం, గిర్నితండా గ్రామానికి చెందిన మెడికో ప్రీతి కుటుంబ సభ్యులను బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ పరామర్శించారు.

# నిధుల లేమితో అటవీశాఖ అభివృద్ధి పనులు ఢీలా..!

(మొదటి పేజీ తరువాయి..)

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అడవులు సమృద్ధిగా ఉండాలని అనేక మొక్కలు నాటుతూ ఎంతో నిధులను వెచ్చించినా కానీ అటవీశాఖలో మాత్రం నిధుల లేమితో ఆదిశ నిర్విగ్నం అయిపోతుంది. కేంద్ర ప్రభుత్వం నిధులు పంపినా కానీ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం సంక్షేమ పథకాల పేరుతో నిధులు అటవీశాఖకు కేటాయించలేదని అటవీ ఉద్యోగులు తెలుపకనే తెలుపుతున్నారు. అటవీ శాఖలో సుమారు మహదేవపూర్ డివిజన్‌లో సుమారు రూ.4కోట్ల పనులకు గాను సుమారు 2కోట్ల పనులు చెక్‌డ్యాంలు, వాచ్ టవర్స్, కుంటలు, అంతర్గత రోడ్లు తదితర పనులు పూర్తి చేసినా కానీ నిధులు మాత్రం రావడం లేదని ఉద్యోగులు తెలుపకనే తెలుపుతున్నారు. కాగా భూపాలపల్లిలో సుమారు రూ.8కోట్ల పనులు చేసేది ఉన్నా కానీ రూ.4.50లక్షల పనులు చేసినట్లు తెలిసింది. దీంతో అటవీ అధికారులకు కూలీలకు డబ్బులు చెల్లించలేక అనేక ఇబ్బందులు వాటిల్లుతున్నాయని, గ్రామాలలో తిరుగలేని పరిస్థితులు నెలకొన్నాయని ఆరోపిస్తున్నారు. ఈఏడాది నిధులు విడుదల కాకుంటే రానున్న ఏడాది నిధులు మంజూరు అయ్యే పరిస్థితి ఉండదని, బడ్జెట్ ల్యాప్స్ అయ్యే ప్రమాదం ఉందని, దీంతో క్షేత్ర స్థాయిలో అటవీ ఉద్యోగులం ఇబ్బందులు పడే పరిస్థితి ఉందన్నారు. అడవుల అభివృద్ధిలో భాగంగా కేంద్రం నిధులు విడుదల చేసినా రాష్ట్ర సర్కార్ నిధులను జమచేయకపోవడంతో అనేక ఇక్కట్లు ఎదురౌతున్నాయని తెలుపుతున్నారు. కంఫా ఫండ్స్‌తో మారుమూల మండలాలైన మహదేవపూర్, పలిమెల మండలాల్లో మరియు భూపాలపల్లి మండలంలోని అజాంనగర్, దూదేకులపల్లిలో కూడా గత కొన్ని సంవత్సరాలుగా అభివృద్ధి జరిగిందనే చెప్పుకోవచ్చు. వన్య ప్రాణులకు దాహం కోసం కుంటలు కట్టి వాటి దాహార్తి తీర్చేందుకు ఇలాంటి నిధులు ఎంతగానో దోహదపడ్డాయని అటవీ గ్రామాల ప్రజలు తెలుపుతున్నారు. ఇంతేగాకుండా అటవీ పునరుద్ధరణ పనుల్లో భాగంగా కొమ్మనరికిపించే (ఏఎన్నార్) పనులు ఎక్కడికక్కడే పెండింగ్‌లో ఉన్నట్లు తెలుస్తోంది. అటవీశాఖ ఆధ్వర్యంలో చేపట్టిన పనులు ఇప్పటి వరకు స్థానిక ప్రజలు చేపట్టడం గమనార్హం. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపి అటవీ ఉద్యోగులకు అలాగే స్థానికతంగా ఉన్న దినసరి కూలీలకు న్యాయం జరిగే దిశగా రాష్ట్ర సర్కార్ వెంటనే నిధులను విడుదల చేసి న్యాయం చేయాలని కోరుతున్నారు.

# గిరినేతరులకు పట్టాలు లేనట్లే

(మొదటి పేజీ తరువాయి..)


వామపక్షాలు కాంగ్రెస్ వివిద నక్సల్స్ గ్రూపులు పెద్దఎత్తున అందోళనలు చెయ్యడం ఇదే సమయంలో మరల ఎన్నికల సమయం రావడంతో ప్రభుత్వంకు పోడు పట్టాలు ఇవ్వకుండా తప్పించుకోలేక పోయింది.మొదట్లో 2005 వరకే పోడు భూములు దున్నుకున్న వారికే అన్నారు. కాని ఇప్పుడు 2014వరకు పోడు సాగులో ఉన్న గిరిజనులకు హక్కుపత్రాలు ఇస్తున్నారని తెలిసింది ఏజెన్సీలోని అన్ని మండల కేంద్రాలలోని యంపిడిఓ కార్యాలయాలనుండి పూర్తి డేటాను పంపారు.మొదటి విడతలో పంపిన వాటిలో హక్కుపత్రాలకు సంబందించిన పట్టాలు జిల్లాకేంద్రంకు వచ్చినట్లు తెలిసింది రెండవ విడతలో పంపిన పట్టాలే రావాల్సి ఉంది. గిరిజనులకు ఇచ్చె హక్కుపత్రాలన్ని రాష్ట గిరిజన డిపార్ట్‌మెంటు ద్వారానే ఈ పట్టాలు వస్తాయి. ప్రతి గిరిజన కుటంబానికి 10ఎకరాలవరకే అంతకంటే ఎక్కువ ఉంటే ప్రభుత్వం తీసుకుంటుంది. ఇదే సమయంలో 10ఎకరాలకంటె తక్కువ ఉన్న వారికి ప్రభుత్వం సమకూర్చి10ఎకరాలు భర్తిచేస్తుంది.అయితే గిరిజనులు ఉదాహరణకు బయ్యారం మండలంలో 5ఎకరాలు పోడు కొట్టుకుని సాగుచేస్తూ మరో మండలంకు పోయి అక్కడ స్థిర నివాసం ఏర్పాటు చేసుకుని అక్కడ కూడా బతుకుదెరువు కోసం కొంత అంటే 4ఎకరాలు పోడు సాగుచేసున్నప్పటికి ఇబ్బంది లేదు. రెండు చోట్ల కూడా ఈ కుటుంబానికి అహక్కుపత్రాలు లబిస్తాయి ఎక్కడ పోడు కొట్టినా ఇబ్బందిలేదు కాని 10ఎకరాలకు మించరాదు. అది నిబందనలు, ఏమండంలో ఉన్నా హక్కుపత్రాలకు డోకాలేదు.ఇంకొక్కటి పోడు సమయంలో కొట్టినవారు మైనర్లుగా ఉన్నా, పట్టాలు ఇచ్చెనాటికి మేజర్లుఅయితేచాలు వాళ్లకు కూడా హక్కుపత్రాలు ఇస్తారు.

ఒక్క బయ్యారం మండలంలోనే పోడు సాగులో ఉన్న వారు 4వేలకుటుంబాలుగా గుర్తించారు. అమేరకు పూర్తి డేటాను పంపారు రేపోమాపో ఈ కుటంబాలు హక్కుపత్రాలు కూడా పొందనున్నారు.అయితే మొదట్లో ప్రభుత్వం గిరినేతరులు కూడా పోడు పట్టాలు ఇస్తామని ప్రభుత్వం చెప్పినప్పటికి కింది స్థాయినుండే గిరినేతరుల వివరాలను పంపలేదు.గిరిజన చట్టాలు రాకముందు అంటే 70ఏండ్ల కింద కంటే ముందే పోడుకొట్టుకుని సాగులో ఉన్న గిరిజనేతర పేదలకు మాత్రం ఈ జాబితాలో చోటు లేదు .కేవలం గిరిజనులవివరాలు మాత్రమే పంపారు గిరినేతరుల వివరాలు పంపలేదు.ఏదిఏమైనప్పటికి 2014వరకు ప్రభుత్వం గిరిజనులకు హక్కుపత్రాలు ఇవ్వడంతో దాదాపు 90శాతం గిరినులకు మేలుజరుగుతుందని చెప్పవచ్చు.

# పంట నష్ట పరిహారానికి రాజకీయ గ్రహణం

నష్టపరిహారానికి సంబందించిన వివరాల్లోకి వెళితే 2022 జనవరి మొదటి వారంలో ప్రకృతి బీభత్సంతో ఈదురు గాలులు, వడగండ్ల వాన రాళ్ల వర్షం ఉమ్మడి వరంగల్ జిల్లాలో బీభత్సవం సృష్టించడం వల్ల ముఖ్యంగా మిర్చి, మొక్కజొన్న పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి ఇట్టి వడగండ్ల వాన నర్సంపేట డివిజన్‌లోనే అధికంగా ప్రభావం చూపడం వల్ల ముఖ్యంగా దుగ్గొండి నల్లబెల్లి నర్సంపేట మండలాల్ల పంటలు అధికంగా దెబ్బతిన్నాయి. దీంతో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి స్పందించి పంటలను పరిశీలించిన అనంతరం ఏ విధంగానైనా రైతులకు నష్టపరిహారం అందించి ఆదుకోవాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించి మంత్రుల పర్యటన కరారు చేశారు. ఇదే సంవత్సరం జనవరి 18న వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి మంత్రులు దయాకర్‌రావు, సత్యవతిరాథోడ్, స్థానిక ఎంపి, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు వరంగల్ జిల్లాలో పరకాల నియోజకవర్గంతో పాటు నర్సంపేట మండలంలోని ఆకులతండా ఏరియాలో పంటలను పరిశీలించి నష్టపరిహారం అందిస్తామని బరోసా ఇచ్చారు. దీంతో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పంట నష్టపరిహారం అంచనా వేసేందుకు అధికారులను నర్సంపేట మండలంతో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లాలో సర్వే చేయించారు. మొత్తం జిల్లా వ్యాప్తంగా మిర్చి మొక్కజొన్న పంటలు కలిపి 24వేల ఎకరాలు పంట నష్టం జరిగినట్లు అంచనా వేసిన అధికారులు ప్రభుత్వానికి నివేదిక పంపారు. ఏడాది గడిచినా రైతులకు నష్టపరిహారం అందక పోవడంతో ఈ ప్రాంత రైతులు ప్రభుత్వంపై ఆసహనం వ్యక్తం చేశారు. దీన్ని దృష్టిలో పెట్టుకున్న స్థానిక ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ముఖ్యమంత్రి కేసిఆర్ దృష్టికి తీసుకుపోయి ఎట్టకేలకు పంట నష్టపరిహారం విడుదల కోసం తీవ్రంగా కృషి చేసి సఫలీకృతుడయ్యారు. ప్రభుత్వం ఉమ్మడి వరంగల్ జిల్లాలో 24వేల ఎకరాలకు గాను రూపాయలు 17 కోట్లు పంట నష్టపరిహారం మంజూరి చేస్తున్నట్లు ప్రకటించడంతో రైతులు కొంత మేరకు ఊపిరిపీల్చుకున్నారు. ఇందులో భాగంగా నర్సంపేట నియోజకవర్గంలో 3200 ఎకరాల మిర్చిపంటకు నష్టం కలగగా ఎకరాకు 5400 రూపాయలు నష్టపరిహారం నిర్ణయించి 3265 మంది రైతులకు రూపాయలు కోటి 71లక్షల 62వేలతో పాటు మొక్కజొన్న 692 ఎకరాల నష్టం జరగగా ఎకరాకు 3333 రూపాయల నష్టపరిహారం 741మంది రైతులకు అందించడానికి రూపాయలు 23లక్షలు మంజూరి చేసింది ఇట్టి డబ్బులను బడ్జెట్ ప్రకారం రైతుల ఖాతాల్లో వేసేందుకు కలెక్టర్ సిద్ధమవ్వగా స్థానిక ప్రజాప్రతినిధులు మాత్రం రైతుల ఖాతాల్లో కాకుండా తమకు చెక్కులు అందిస్తే స్వయంగా రైతులకు అందజేస్తామని ఆలోచనతో డబ్బుల పంపిణి పెండింగ్‌లో పడిపోయింది. నష్టపరిహారం మంజూరి అయి తమ అకౌంట్లో డబ్బులు పడుతాయని సంతోషపడ్డ రైతుల నోట్లో వెలక్కాయ పడ్డట్లు అయింది. రాజకీయ లబ్ధికోసం ప్రజాప్రతినిదులు చెక్కులు తయారు చేయించేందుకు మంత్రి అనుమతి తీసుకున్నట్లు తెలుస్తుంది. కలెక్టర్ మాత్రం ఆన్‌లైన్ పద్ధతిన రైతుల అకౌంట్లో వేసేందుకు సిద్ధపడగా ప్రజాప్రతినిదులు, అభ్యంతరం తెలుపడంతో ఇప్పటి వరకు నష్టపరిహారం పంపిణి పెండింగ్‌లో పడిపోయింది. ఇప్పటికైనా మంజూరి అయిన నష్టపరిహారాన్ని తమకు అందజేయాలని నర్సంపేట డివిజన్ రైతులు కోరుతున్నారు.





# నెత్తురోడిన జాతీయ రహదారులు

(మొదటి పేజీ తరువాయి..)

ఈ క్రమంలో జాతీయ రహాదారి 563పై అదే తండాకు చెందిన బోడ హార్య నడుచుకుంటూ వెళ్తున్న సమయంలో ఢీకొట్టాడు.ఈ ప్రమాధంలో హార్యా తల,కాలుకు బలమైన గాయాలు కాగా, లాలుకు తలపై తీవ్ర గాయాలైయ్యాయి. క్షతగాత్రులను హుటాహుటినా 108లో మానుకోట ఏరియా అస్పత్రికి తరలించారు. తొర్రూరు పట్టణానికి చెందిన అంగోతు సుధాకర్,నర్సింహులపేట మండలం జయపురం గ్రామ పంచాయతీకి చెందిన గుగులోతు లాలు (40) ఇద్దరు బంధువులు కలిసి బైక్‌పై మున్సిపాలిటీ పరిధిలోని మాకుల తండాకు చెందిన చుట్టాల ఇంటికి శుభకార్యానికి వచ్చారు.

సాయిత్రం తిరుగు ప్రయాణంలో మహబాద్ వైపు వెళ్తుండా బైక్ అదుపుతప్పి డివైడర్‌కు డీకొట్టింది.ఈ ప్రమాధంలో లాలు తలకు బలమైన గాయాలు కావడంతో అక్కడిక్కడే మృతిచెందాడు. సుధాకర్‌కు తీవ్రగాయాలు కాగ పరిస్దితి విషమించడంతో మానుకోట ఏరియా అస్పత్రికి తరలించారు. మృతునికి బార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఎస్‌ఐ సంతోష్ సంఘటన స్దలానికి చేరుకుని విచారణ జరుపుతున్నారు. రాత్రి మరిపెడ కాకతీయ కళాతోరణం వద్ద జరిగిన మరో సంఘటనలో ఇద్దరు యువకులకు తీవ్రగాయాలైయ్యాయి.కాకతీయ కళాతోరణం వద్ద జరిగిన మరో సంఘటనలో బైక్ ఆటోను ఓవర్‌టెక్ చేయబోయి ఆటో,బైక్ తగలడంతో ఇద్దరికి తీవ్రగాయాలైయ్యాయి.

# డెడ్‌బాడీలను మాయం చేసే చిల్లర సంస్కృతి ఈ ప్రభుత్వానిది..!

(మొదటి పేజీ తరువాయి..)

మెడికో ప్రీతి ఆత్మహత్యకు దారితీసిన పరిస్థితుల గురించి బండిసంజయ్ కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మెడికో ప్రీతి ఘటనపై మంత్రి కేటీఆర్, కేసీఆర్‌లు ఎందుకు స్పందించలేదో చెప్పాలన్నారు. గిరిజన కుటుంబానికి చెందిన ప్రీతి ఆత్మహత్య చేసుకుంటే ప్రభుత్వం ఎందుకు స్పందించలేదని ఆయన ప్రశ్నించారు. పనికిమాలిన అంశాలపై ట్వీట్లు చేసే కేటీఆర్ మెడికో ప్రీతి విషయమై ఎందుకు స్పందించలేదని ఆయన ప్రశ్నించారు. ప్రీతి డెడ్‌బాడీని నిమ్స్ నుంచి వరంగల్‌కు రహస్యంగా తీసుకరావాల్సి న అవసరం ఏమొచ్చిందని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో హోంమంత్రి ఎవరున్నారో తెలియదన్నారు. పాతబస్తీకే హోంమంత్రి పరిమితమయ్యారని ఆయన ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో వరుసగా విద్యార్థుల ఆత్మహత్యలు, మహిళలపై దాడుల ఘటనలు చోటు చేసుకుంటున్నాయన్నారు.

కానీ ప్రభుత్వం నుంచి స్పందనలేదని ఆయన విమర్శించారు. రాష్ట్రంలోజరుగుతున్న ఘటనపై ప్రభుత్వం ఎందుకు సమీక్షలు చేయడంలేదని ఆయన ప్రశ్నించారు. కాగా, బండిసంజయ్ రాకతో గిర్నితండాలో ప్రీతి ఇంటిదగ్గర ఉద్రిక్తత చోటుచేసుకుంది. బండిసంజయ్‌ను అడ్డుకునేందుకు బీఆర్ఎస్ స్థానిక నాయకులు యత్నించగా ఈ క్రమంలో వెంటనే అప్రమత్తమైన పోలీసులు వారిని అడ్డుకున్నారు.

కార్యక్రమంలో మాజీ ఎంపీ రవీంద్రనాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు దశమంత్‌రెడ్డి, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు హుస్సేన్‌నాయక్, నాయకులు లేగ రామ్మోహన్‌రెడ్డి, జిల్లా, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.






# అడ్డు అదుపులేని మద్యం దందా ..!

**-కింకలు ముదిరిన కాటాపురం వైన్ షాపు -అడ్డు అదుపులేకుండా ధరలు పెంచిన అమ్మకాలు -మండలం పరిధి గ్రామాలకు దాటి వెళ్తున్న మద్యం వాహనాలు -చోద్యం చూస్తున్న ఎక్సైజ్ శాఖ ఇదేమిటి అని ఎవరైనా అడిగితే నీకు దిక్కున్న కాడ చెప్పుకోమనే -పెరిగిన ధరలతో మద్యం బాబుల జేబులు ఖాళీ**





**తాడ్వాయి, ప్రభాతవార్త :**

ఏజెన్సీ ప్రాంతమైన మారుమూలలోని కాటాపురం వైన్స్‌కు కింకలు ముదిరాయనే ఆరోపణలు వస్తున్నాయి. మద్యాన్ని ఎమ్మార్పీ ధరకే విక్రయించాలని ప్రభుత్వ ఆదేశాలు ఉన్నాయి. ఈ గ్రామంలో నెలకొల్పిన వైన్ షాపు మద్యాన్ని ఈ గ్రామపంచాయతీ పరిధిలోని నాలుగు గ్రామపంచాయతీల పరిధిలో అమ్మకాలు సాగించాలి. అలా చేయకుండా మద్యం షాపు యజమాని కాసులకు కక్కుర్తి పడి ధరను పెంచి అమ్మకాలు చేస్తున్నాడు. 15 రోజుల క్రితం నుండి మద్యం బాటిళ్ళపై మొదటగా అదనంగా పెంచెను. ఛీఫ్ లిక్కర్ క్వార్టర్‌కు రూ.130, ఓసీ క్వార్టర్‌కు రూ.170, ఐబీ క్వార్టర్‌కు రూ.190, ఆర్ఎస్‌కు రూ.220, కింగ్ ఫిషర్ లైట్ బీర్ రూ.160, హార్డ్ బీర్ రూ.200లు పెంచాడు. అంతకు ముందు ఆరు నెలలుగా అన్ని షాపుల యజమానులంతా కలిసి ఎమ్మార్పీ ధరకే విక్రయించేది. కానీ కాటాపురం షాపు నిర్వహకులకు దోపిడి పెరిగింది. ఇష్టారాజ్యంగా అమ్మడం, ఇదేమిటి ఎవరైనా అడిగితే మీకు ఇష్టమైన కొనుక్కో లేకుండా అంతే సంగతులు అని బుకాయించేది. ఇది ఒక్కటే వైన్ షాపు అయినందున వేరేవి లేకపోవడంతో గత్యంతరం లేక ఎక్కువ ధరకు చెల్లించి కొనుక్కుంటున్నారు.

**-మండలం పరిధి దాటి అమ్మకాలు**

షాపు పరిధిలోని అమ్మకాలు చేయలనే నిబంధనలు ఉన్నాయి. కానీ కాటాపురం వైన్‌షాపు నిర్వహకులు మాత్రం షాపును సాయంత్రం దాక తెరిచి ఉంచకుండా సాయంత్రం 4 గంటలకే మూసి వేస్తున్నారు. మద్యాన్నంత ఈ మండలం పరిధి దాటి మంగపేట మండలంకు తరలిస్తున్నారు. కోమటిపెల్లి, కొత్తూరు, రాజుపేట పరిధిలోని 8 గ్రామాలకు తరలించి అమ్మకాలు చేస్తున్నారు. ఆ గ్రామాలలోని స్వీట్ షాపులకు హోటల్స్, పాన్ షాపులు, కూరగాయల షాపులు సైతం మద్యం అమ్మకాలకు తప్పడం లేదంటున్నారు. ఇక్కడి గ్రామాల మద్యం తాగే మద్యం ప్రియులకు లభించడం లేదు. ఇదేంటని కౌంటర్ అమ్మే వాళ్ళను అడిగితే ఆ విషయం మాకు తెలియదు. మా షాపు ఓనర్ చెప్పినట్లుగా తాము పనిచేస్తున్నామని అంటున్నారు. దీని పరిధి దాటి మద్యం కాటన్‌లు టాటా మ్యాజిక్, ఆటోలలో, డీసియంలలో సరఫరా సాయంత్రం చేస్తున్నారు. అనంతరం షాపు మూసి ఉంటుంది.

**-పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు**

పటేల్ పట్వారీ నా వైపు ఉండగా నా ఇంటి మనిషి నన్నేమి చేస్తాడు అనే చందంగా కాటాపురం వైన్ షాపు నిర్వహకులు వ్యవహరిస్తున్నాడు. ధరలను పెంచడం, మండలం పరిధి దాటి మంగపేట మండలంలోకి దాటిస్తున్నారు. ఈ విషయం ఎక్సైజ్ అధికారులకు తెలుస్తుంది. అయినప్పటికి ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. షాపు వద్దకు రావడం లేదనే తనిఖీలు చేయడం లేదంటున్నారు. మద్యం షాపుల యజమాని ముట్టచెప్పే మామూళ్ళతో చేతులు తుడుపుతున్నారు. దీంతో ఏ మాత్రం పట్టించుకోకుండా పోయిందని ప్రజలు ఆరోపిస్తు న్నారు. ఇప్పటికైనా ఎక్సైజ్ శాఖ అధికారులు పట్టించుకోని పెంచిన ధరలు తగ్గించాలని, షాపు సాయంత్రం వరకు తెరిచి ఉంచాలని, వారిపై కావాల్సిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## నేరాలు-దారుణాలు

## ఇప్పటికైనా ఉద్యమకారులను ఆదుకోండి



**ఖమ్మం కార్పొరేషన్, మార్చి 5, ప్రభాతవార్త ః**

నేడు మలిదశ తెలంగాణ ఉద్యమకారుల ఆధ్వర్యంలో భారత రాష్ట్ర సమితి ఖమ్మం జిల్లా కార్యాలయంలో ఉద్యమకారుల ఆత్మీయ సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశంలో బాగంగా మధిర నియోజవర్గ మాజీ ఇన్‌చార్జీ బొమ్మెర రామ్మూర్తి మాట్లాడుతూ.... ఈ నెల 10న అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మలిదశ తెలంగాన ఉద్యమంలో పాల్గొన్న మహిళ ఉద్యమకారులకు ఉద్యమకారుల కుటుంబ సభ్యులకు సన్మానం నిర్వహించడం జరుగుతున్నది. అదే విధంగా భవిష్యత్తులో తెలంగాణ ఉద్యమంలో పనిచేసినటువంటి ఉద్యమకారులందరికి న్యాయం జరిగేలా ఖమ్మం జిల్లా ఉద్యమకారుల హక్కుల సాదనకోసం కార్యాచరణ సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో ఉద్యమకారుల హక్కులపై మరో ఉద్యమం చేయనున్నట్లు తెలిపారు. ఉద్యమకాలంలో ఆగమైన ఉద్యమకారుల కుటుంబాలను ఆదుకోవాలని తెలిపారు. సీనియర్ నాయకులు దోకుపర్తి సుబ్బారావు, పగడాల నరేందర్, మంచికంటి నరేష్, మందడపు శంకర్‌రావు, లింగనబోయిన సతీష్, అబ్బాస్, గొట్టేపర్తి శ్రీనివాస్, పోతురాజు రమాదేవి, కుమారి,గ్లోరి, కొండు రజనికాంత్, వీరబాబు, రాజేష్, ఆసిఫన, నాగుల్‌మీరా, కోటేష్‌యాదవ్, అశోక్‌సింగ్, వసీమ్‌ఖాన్, శివాజీ, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## వైద్య సిబ్బందికి సైక్లింగ్ పోటీలు

**చంద్రుగొండ, మార్చి 5 - ప్రభాతవార్త:**



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా డిస్ట్రిక్ట్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ జేవీఎల్ శిరీష ఆదేశాల మేరకు డాక్టర్ కనకం తనుజ ఆదేశాను సారం ఆదివారం ఆయుష్మాన్‌భారత్ హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్ తుంగారం గ్రామంలో సిబ్బందికి సైక్లింగ్ నిర్వహించారు. శారీరక, మానసిక ఉల్లాసాన్ని, పర్యావరణాన్ని పెంపొందించేందుకు ఈ పోటీలు నిర్వహించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ మహ్మద్ యాస్మిన్, ఆశాలు అరుణ, కే.అరుణ, శిరోమణి, సరోజిని, వెంకటలక్ష్మి, సీతమ్మ, లక్ష్మిలు పాల్గొన్నారు.

## రవన్న వర్ధంతి సభ విజయవంతం చేయండి

**-సీపీఐ(ఎం.ఎల్) ప్రజాపంద**




**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

సీపీఐ(ఎం.ఎల్) కేంద్ర నాయకుడు, రాష్ట్ర కార్యదర్శి రవన్న (సుభాష్‌చంద్రబోస్) వర్ధంతి సభ విజయవంతం చేయాలని దుమ్ముగూడెం మండల సీపీఐ (ఎం.ఎల్) ప్రజాపంద కార్యదర్శి సాయన్న పిలుపునిచ్చారు. మండల పరిధిలోని గంగారం గ్రామంలో రవన్న వర్ధంతి సభ గోడపత్రికలను ఆదివారం ఆయన ఆవిష్కరించి మాట్లాడుతూ .. రవన్న విద్యార్థి దశ నుండి పీడిత ప్రజల కోసం ఉద్యమాలు చేపట్టాడని, అణగారిన వర్గాల కోసం నిద్రలేని రాత్రుళ్ళు ఎన్నో గడిపాడని ఆయన గుర్తుచేశారు. హైద్రాబాద్‌లోని సుందరయ్య విజ్ఞానకేంద్రంలో ఈ నెల 10వ తేదీన జరిగే వర్ధంతి సభకు కార్యకర్తలు తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు నూప అర్జున్, కే.చిన్నయ్య, రమేష్, బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

## రోటరాక్ట్ క్లబ్ ఆఫ్ ఇన్ భద్రా ఆధ్వర్యంలో ప్రజ్ఞా పోటీలు



**బూర్గంపహాడ్ ప్రభాతవార్త:**

ఐటీసీ అనుబంధ సంస్థ రోటరాక్ట్ క్లబ్ ఆఫ్ ఇన్ భద్రా ఆధ్వర్యంలో 17వ ఇంటర్, స్కూల్ పోటీలను ఆదివారం ఐటీసీ ఆవరణలోని కళాభారతి ఆడిటోరియంలో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాస రచన వ్యక్తత్వ, చదరంగం, స్పెల్ బి, సుడోకు, యునిక్ టాలెంట్, పెయిటింగ్, డ్యాన్స్ తదితర పోటీలను నిర్వహించగా 800 మంది విద్యార్థులు దాదాపుగా 20 పాఠశాలలనుండి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీసీ యూనిట్ హెడ్ సిదార్థ్ మొహంతి మాట్లాడుతూ.. విద్యార్థులు ఇటువంటి పోటీలలో పాల్గొని తమలోని ఆత్మ విశ్వాసాన్ని మెరుగుపరుచుకోవానలి రోటరాక్ట్ తరపున ఇటువంటి కార్యక్రమాన్ని నిర్వహించడం సంతోషంగా ఉంది. అని పేర్కొన్నారు. తదుపరి రోటరి ప్రెసిడెంట్ టి.సూర్యభాస్కరరావు మాట్లాడుతూ.. విద్యార్థులలో సృజనాత్మకత వెలికి తీయడానికి ఇటువంటి పోటీ పరీక్షలు ఎంతో ఉపయోగడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో రోటరి కార్యదర్శి డాక్టర్ విజయ్ కుమార్, రాజశేఖర్, జె.కె.దాస్, శ్యామ్ కిరణ్, షైలెందర్ సింగ్, సత్యనారాయణ, మరదన శ్రీనివాస్, సాయిరామ్, షేక్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని దుమ్ముగూడెం గ్రామంలో లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను ఎంపీపీ రేసులక్ష్మి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అన్నె సత్యనారాయణమూర్తి సోమవారం అందించారు. దుమ్ముగూడెం గ్రామంలోని అనారోగ్యానికి చికిత్స పొందిన కొత్తూరి శాంతదేవీ అనే లబ్ధిదారుడికి ప్రభుత్వ విఫ్ రేగా కాంతారావు సిఫార్సు మేరకు జిల్లా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ చొరవతో రూ.60వేలు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరు అయ్యాయని, అట్టి చెక్కును లబ్ధిదారుడికి అందిస్తున్నట్లు వారు తెలిపారు. ఆ పార్టీ నాయకులు కణితి రాముడు, ఎం.డీ.జానిపాషా, ఎంపీటీసీ సోడి తిరుపతిరావు, ఉపసర్పంచ్ జెట్టి రామకృష్ణ, అడ్వకేట్ కొత్త మల్లేష్, కొత్తూరి సీతారామారావు, కెల్లా శేఖర్, మోత్కూరి శ్రీకాంత్ పాల్గొన్నారు.



## కన్నులపండువగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

## క్రీడాకారిణి హారికను అభినందించిన ప్రముఖులు

భద్రాచలం ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం రాజుపేట గ్రామానికి చెందిన మామిడి హారిక ఆల్ ఇండియా సి లంబం(కర్రసాము) పోటీల్లో పాల్గొని జాతీయ స్థాయిలో తృతీయ స్థానం సాధించారు. ఇటీవల డిగ్రీ పూర్తి చేసిన హారిక విజయవాడలోని ఓ ప్రైవేట్ అకాడమీలో గ్రూపు పరీక్షలకు సన్నద్ధమవుతున్నారు. మరోవైపు కర్రసాములో శిక్షణ తీసుకుని ఏపీలో రాష్ట్రస్థాయి పోటీలలో విజయవాడలో పాల్గొని ంగారు పథకాన్ని సాధించారు. ప్రస్తుతం తమిళనాడులోని 24 నుంచి 27 వరకు నిర్వహించిన స్టిక్ ఫైట్, ఛాంపియన్షిప్ పోటీల్లో సీనియర్ పోటీలలో 80 కేజీల విభాగంలో కాంస్య పథకాన్ని సాధించారు. ఈ గెలుపొందిన మామిడి హారికను ఎటపాక మండలం గుండాల ఎంపీటీసీ గొంగడి వెంటరామిరెడ్డి, ప్రముఖ న్యాయవాది పరిసిరి శ్రీనివాస్‌లు అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ క్రీడల ద్వారా మానసకి ఉల్లాసాన్ని పెంపొందించుకోవడమే కాకుండా శారీరక దృఢత్వాన్ని కూడా పెంపొందించుకుంటూ జాబుకు సంబంధించిన ప్రతి సర్టిఫికెట్‌తో పాటు ఈ స్పోర్ట్స్‌కు సంంధించిన సర్టిఫికెట్స్‌ను కలిపి జత చేసినట్లయితే ఈ స్పోర్ట్స్ కోటాలో ఇతరుల కంటే ముందే ప్రిఫరెన్స్ ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ రోజుల్లో మహిళాలు ఇంట్లో నుంచి బయటకి ఒంటరిగా వెళ్లాలంటే భయపడే ఈ రోజుల్లోఒక మంచి క్రీడా నేర్చుకుని దానిలో ప్రావీణ్యం పొంది దానిలో జాతీయ స్థాయి పథకాన్ని సాధించడంలో మామిడి హారికను అభినందించడంతోపాఉట, దీనికి ఎల్లవేళలా కృసినందించినటువంటి హారిక తలిదండ్రుల పాత్ర ఎంతో ఉందని ఈ సందర్భంగా ఎంపీటీసీ తెలియజేశారు. అలాగే ఈసారి జరగబోయే ఇంటర్నేషనల్ పోటీలలో కూడా మన జిల్లాకు, రాష్ట్రానికి, జాతీయ స్థాయిలో కూడా మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు.



# కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా దేశ వ్యాప్త ఆందోళనలను జయప్రదం చేయండి

భద్రాచలం ప్రభాతవార్త:




కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక ప్రజా వ్యతిరేక విధానాలను నిసిస్తూ ఏప్రిల్ 5వ తేదీన ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని, మార్చి 5 నుండి 30 వరకు అన్ని గ్రామాల్లో, కాలనీలో విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మచ్చా వెంకటేశ్వర్లు, సిఐటియు జిల్లా అధ్యక్షులు కే.బ్రహ్మాచారి, రైతు సంగం జిల్లా అధ్యక్షులు యలమంచి వంశీకృష్ణలు పిలుపునిచ్చారు. వ్యవసాయ కార్మిక సంఘం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన జరిగిన ప్రజాసంఘాల పట్టణ స్థాయి సదస్సులో వారు ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీజేపీ అధికారంలోకి వచ్చిన తరువాత కార్మికుల హక్కులను కాలరాస్తూ కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్‌గా తీసుకువచ్చి నిర్వీర్యం చేస్తుందని విమర్శించారు. వ్యవసాయాన్ని కార్పొరేట్ సంస్థలకు అప్పచెప్పి వ్యవసాయ రంగాన్ని, రైతాంగాన్ని దివాలా తీయించేందుకు మోడీ ప్రభుత్వం పూనుకుందని దేశ వ్యాప్తంగా రైతులు సుదీర్ఘ పోరాటం నిర్వహించి రైతాంగ వ్యతిరేక చట్టాలను నిలువరించారని అన్నారు. మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ సంస్థలకు దారాదత్తం చేస్తూ కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేస్తుందని విమర్శించారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఏప్రిల్ 5న ఛలో ఢిల్లీ కార్యక్రమం చేపటాయని, ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయడం కోసం విస్తృతంగా గ్రామ గ్రామాన, వాడవాడల ప్రచారం నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు సీనియర్ నాయకులు ఎంబీ నర్సారెడ్డి, ఐద్వా పట్టణ అధ్యక్ష కార్యదర్శులు యు.జ్యోతి, డి.సీతాలక్ష్మి, సీనియర్ నాయకులు నాదెళ్ల లీలావతి, జి.జ్యోతి, సిఐటియు నాయకులు ఎన్.నాగరాజు, లక్ష్మణ్, గిరిజన సంఘం నాయకులు సున్నం గంగ, డివైఎఫ్ఐ నాయకులు ప్రేమ్‌కుమార్, సతీష్‌కుమార్, కెవిపిఎస్ నాయకులు కోరాడ శ్రీనివాస్, కృష్ణార్జునరావు, ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్షులు గౌతమి, డి.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర విధానాలపై ఇంటింటి ప్రచార క్యాంపెయిన్

### -ఏప్రిల్ 5న ఛలో పార్లమెంట్

### సిఐటియు జిల్లా అధ్యక్షుడు కే.బ్రహ్మాచారి

చర్ల ప్రభాతవార్త:

కేంద్ర ఇజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా ఇంటింటి ప్రచార కార్యక్రమాఇన్న నిర్వహిస్తున్నట్లు సిఐటియు భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కే.బ్రహ్మాచారి తెలిపారు. సిఐటియు వ్యవసాయ కార్మిక సంఘం రైతు సంఘం ఐద్వా కెవిపిఎస్ సంఘాల ముఖ్య నాయకుల ఉమ్మడి సమావేశం బిఎస్.రామయ్య భవన్‌లో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బందెల చంటి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో కే.బ్రహ్మాచారి పాల్గొని మాట్లాడుతూ.. మార్చి 8వ తేదీ నుంచి 31వ తేదీ వరకు కేంద్ర బీజేపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తూ ప్రచార క్యాంపెన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామస్థాయిలో ఇంటింటికి కరపత్రం, గ్రామ కూడలి, సభలు, జనరల్ బాడీ మీటింగులు, పాదయాత్రలు తదితర రూపాలలో ప్రచారం నిర్వహిస్తామని తెలపారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ కార్పొరేట్ కంపెనీలకి కారు చౌకగా అమ్మేస్తుంది విమర్శించారు. రైతుల పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించడంలో విఫలం చెందిందని పేర్కొన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఏప్రిల్ 5వ తేదీన ఛలో పార్లమెంటు కార్యక్రమాన్ని అన్ని వర్గాల ప్రజల మద్దతిచ్చి జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. సిఐటియు మండల నాయకులు శ్యామల వెంకటేశ్వర్లు, ఎం.విజయశీల, కెవిపిఎస్ మండల కార్యదర్శి మచ్చ రామారావు, ఐద్వా మండల కార్యదర్శి పి.సమ్మక్క, సిఐటియు మండల కమిటీ సభ్యులు పి.బాలాజీ, పాల్గొన్నారు.

## ఎస్ఐ టివిఆర్ సూరిని సన్మానించిన అధికారులు, ప్రజాప్రతినిధులు

### -ముఖ్యఅతిథిగా హాజరైన డీఎస్పీ రాఘవేంద్రరావు

పినపాక, ప్రభాతవార్త :



మండల పరిధిలోని ఇ బయ్యారం పోలీస్ స్టేషన్‌లో రెండున్నర సంవత్సరాలు సబ్ ఇన్స్పెక్టర్‌గా విధులు నిర్వహించి ప్రస్తుతం బదిలీపై చర్ల సబ్ ఇన్స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న టివిఆర్ సూరిని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం విడ్కోలు సమావేశం ఏర్పాటు చేసి ఘనంగా సన్మానించారు. బయ్యారం ఎక్స్ రోడ్‌లో గల జివిఆర్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశానికి ముఖ్యఅతిధిగా మణుగూరు డీఎస్పీ రాఘవేంద్రరావు హాజరయ్యారు. ఎస్ఐ సూరితోపాటు స్థాఇక పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహించి వివిధ ప్రాంతాలకు బదిలీపై వెళ్లిన కానిస్టేబుల్‌ను ఘనంగా సన్మానించారు. అనంతరం డీఎస్పీ రాఘవేంద్రరావు మాట్లాడుతూ.. ఇ బయ్యారం ఎస్ఐగా టి.వి.ఆర్ సూరి బాధ్యతలు చేపట్టి విధి నిర్వహణలో బాధ్యతగా ఉంటూ శాంతి భద్రతల పరిరక్షణలో రాజీ పడకుండా తనదైన శైలిలో మండల ప్రజలకు సేవలు అందించి వారి మన్ననలు పొందాలని ప్రసంగించారు. ప్రజల మధ్య ఉంటూ వారితో స్నేహపూర్వకమైన వాతావరణాన్ని ఏర్పరచుకుని ఫ్రెండ్లి పోలీసింగ్ విధానాన్ని కొనసాగించారని ఆయన అన్నారు. విధి నిర్వహణలో పాటు సేవా కార్యక్రమాల సైతం నిర్వహించాలని ఉన్నతాదికారుల సహకారంతో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి పేద ప్రజలకు సహాయ సహకారాలు అందించారని కొనియాడారు. కోరనా కష్టకాలంలో ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేసి కరోనా మహమ్మారి బారిన పడకుండా సేవలు అందించారని అన్నారు. ఏడుళ్ల బయ్యారం సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజగోపాల్ మాట్లాడుతూ.. సబ్ ఇన్స్పెక్టర్‌గా ప్రజలతో స్నేహపూర్వకమైన వాతావరణంలో సేవలందించారని అన్నారు. ఆయన విధులు పట్ల బాధ్యతాయుతంగా చేసిన సేవలు గుర్తించిన ఉన్నత అధికారులు టీవీఆర్ సూరి చర్ల బదిలీ చేయడం జరిగిందని అన్నారు. కార్యక్రమానికి హాజరైన పలువురు ప్రజాప్రతినిధులు అధికారులు మాట్లాడుతూ.. టీవీఆర్ సూరి సబ్ ఇన్స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తూ ప్రజల మధ్య స్నేహపూర్వమైన వాతావరణంలో ప్రతి ఒక్కరికి దగ్గరయ్యారని ఫ్రెండ్లి పోలీసింగ్‌కి నిలువెత్తు నిదర్శనం సబ్ ఇన్స్పెక్టర్ సూరిని అభినిందించారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం సిఐ శ్రీనివాసరావు, అశ్వాపురం ఎస్ఐలు జితేందర్, సురేష్, మణుగూరు ఎస్ఐ రాజకుమార్, స్థానిక ఎంపీపీ గుమ్మడి గాంధీ, వైస్ ఎంపీపీ కంది సుబ్బారెడ్డి, బీఆర్ఎస్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పగడాల సతీష్‌రెడ్డి, పోలిశెట్టి సత్తిబాబు, బిజెపి మండల అధ్యక్షుడు శివప్రసాద్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రామనాదం, సిపిఎం మండల కన్వీనర్ నిమ్మల వెంకన్న, సిపిఐ మండల కార్యదర్శి, ఆత్మ కమిటీ చైర్మన్ పోనుగోటి భద్రయ్య, పిఎసిఎస్ అధ్యక్షుడు ఉపాధ్యక్షులు రవిశంకర్ వర్మ, బత్తుల వెంకటరెడ్డి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు దొడ్డ శ్రీనివాసరెడ్డి, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొల్లేటి భవాని శంకర్, మాజీ వైస్ ఎంపీపీ దాట్ల వాసుబాబు, ఎగ్గాడి శ్రీరామ్, స్థానిక ఇ బయ్యారం పోలీస్ సిబ్బంది దిలీప్‌కుమార్, సీనియర్ పాత్రికేయులు రమణ, నాగేందర్, పినపాక ప్రెస్ క్లబ్ అధ్యక్షులు తోట గంగాధర్, ఉపాధ్యక్షులు కట్టా శ్రీనివాసరావు, గంగాధర్‌రెడ్డి, బొగ్గం రమేష్, బొల్లే నరేష్, సోలం వినయ్, గుమాస్ శంకర్, సంతోష్, కోటి దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

# యోగ ధ్యానం మానసిక ఆరోగ్యానికి తోడ్పడుతుంది

**- చీఫ్ విప్ దాస్యం**

**వినయ్‌భాస్కర్**




ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:

యోగ, ధ్యానం ప్రతి మానవుడి జీవితంలో అవసరమని మానసిక శారీరక ఆరోగ్యంతో పాటు ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. ఆదివారం హన్మకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ గ్రౌండ్‌లో నిర్వహించిన యోగ మహోత్సవంలో భాగంగా 3వ రోజు జరుగుతున్న కార్యక్రమాలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ యంత్రిక జీవితంలో అనేక ఒత్తిల్లకు లోనవుతున్న క్రమంలో యోగ, ధ్యానంతో శాంతి మానసికంగా ఆరోగ్యంగా ఉండటానికి దోహదపడుతుంది. ఈ గొప్ప కార్యక్రమం మన చారిత్రాత్మకయమైన నగరంలో నిర్వహించడం శుభ సూచకం. ఇలాంటి గొప్ప కార్యక్రమాన్ని నిర్వహించేందుకు శ్రీరామచంద్ర మిషన్ వారికి ధన్యవాదాలు తెలిపారు. యోగా శిక్షణ కార్యక్రమాలను మూడు రోజుల పాటు వరంగల్‌లో నిర్వహించడం వరంగల్‌కు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడిందని, యోగా నిర్వహించడం వల్ల శారీరక రుగ్మతలు నశిస్తాయని, నేడు ప్రపంచ వ్యాప్తంగా యోగా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని యోగా నిర్వహించడంలో ప్రతి కుటుంబం సంతోషాలతో ఉంటుందని ఆయన అన్నారు. మారిన కాల పరిస్థితుల దృష్ట్యా శారీరానికి శ్రామ లేకపోవడం వల్ల చాలా అనారోగ్యాలకు గురికావాల్సి వస్తుందని, కాబట్టి యోగ ఎవరింట్లో వాళ్ల రోజుకు ఒక గంట సేపు నిర్వహించడం వల్ల మన ఆరోగ్యాన్ని మనమే రక్షించుకున్నట్లు అవుతుందని, ఇటువంటి కార్యక్రమాలు మన దగ్గర నిర్వహించడం మనకు ఎంతో అదృష్టమని ఆయన అన్నారు. యువతీ యువకులు విద్యార్థులు యోగా పట్ల ఆసక్తి పెంచుకోవాలని యోగ ధ్యాన మానవ శరీరంలోని రుగ్మతులను పారదోలడానికి ఉపయోగపడుతుందని నేను కూడా యోగాను నిత్యం అనుసరిస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వరంగల్‌లో 200 ఎకరాలలో యోగ శిక్షణ ట్రస్ట్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ఇప్పటికే యోగా గురువు దాజి స్థల పరిశీలన చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని వరంగల్ ప్రజలకు అందజేసిన యోగా శిక్షణ గురువులకు వినయ్ భాస్కర్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డిఏపీడీ శ్రీనివాస్‌కుమార్, రామచంద్రమిషన్, యోగా నిర్వాహకులు విద్యార్థిని, విద్యార్థులు ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలు తగ్గించాలి

**-సీపీఐ జిల్లా సహాయ**

**కార్యదర్శి మద్దెల ఎల్లేష్**




ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:

కేంద్ర ప్రభుత్వం నరేంద్రమోడి ఆధ్వర్యంలో గ్యాస్ సిలిండర్ ధరలు పెంచి సామాన్య ప్రజల బ్రతుకులు చిన్నా భిన్నం అవుతున్నాయని హనుమకొండ జిల్లా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్ అన్నారు. ఆదివారం హనుమకొండ జిల్లా ధర్మాసాగర్ మండలంలోని కరుణాపురం హైవే సర్వీస్ రోడ్డుపై ధర్మసాగర్ సిపై మండలం కార్యదర్శి బట్టు మల్లయ్య ఆధ్వర్యంలో సిపిఐ కార్యకర్తలు ఖాళీ గ్యాస్ సిలిండర్లతో నిరసన తెలుపుతూ ధర్నా, రాస్తారోకో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్లేష్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్రమోడీ గ్యాస్ సిలిండర్ ధరలు పెంచి పేద ప్రజల నడ్డి విరుస్తున్నారని మండిపడ్డారు. అంతేగాక పెట్రోల్ డిజిల్ ధరలు పెంచడంతో అన్ని రకాల వస్తువులపై భారం పడుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ధరలను తగ్గించక పోతే రాన్ను ఎన్నికల్లో బిజెపి గద్దెదిగడం ఖాయమని, ఇప్పటికైనా ధరలను నియంత్రించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపెండ్యాల గ్రామ శాఖ కార్యదర్శి గోకుల రాజయ్య, గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి మాలోతు శంకర్ జిల్లా కార్యవర్గ సభ్యులు మునగాల బిక్షపతి, రీల్ పూర్ణచందర్, స్వరూప, లావణ్య, రాజాపురత్నం, దేవయ్య, ఎనగందుల రాజు, రాజారపు రాజు, అంబాల గట్టయ్య, మునిగాల స్వామి, మంద సుమన్, హరీష్, తదితరులు పాల్గొన్నారు.

# సుధాకర్‌రావుకు జర్నలిస్టుల ఘన నివాళి



ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:

సీనియర్ జర్నలిస్టు మారబోయిన సుధాకర్‌రావు శనివారం అర్ధరాత్రి మృతి చెందారు. కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న సుధాకర్‌రావు హనుమకొండలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు శనివారం తరళించగా చికిత్స పొందుతూ అర్ధరాత్రి తుదిశ్వాస విడిచారు. గడిచిన మూడు దశాబ్దాలుగా సుధాకర్‌రావు వివిధ పత్రికలలో జర్నలిస్టుగా పని చేశాడు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో యూనియన్ కోశాధికారిగా పలుమార్లు బాధ్యతలు నిర్వహించి జర్నలిస్టులకు విశేష సేవలు అందించారు. ఆయన భౌతిక కాయాన్ని ఎక్సైజ్ కాలనీలో ఆయన నివాసం ఉంటున్న గృమానికి తరళించగా ఆదివారం పలువురు జర్నలిస్టు నాయకులు, ప్రజాప్రతినిధులు సందర్శించి ఘనంగా నివాళ్లర్పించారు. వరంగల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంయలో అధ్యక్ష కార్యదర్శులు వేముల నాగరాజు, బొల్లారపు సదయ్య, సుధాకర్‌రావు, కుటుంబ సభ్యులకు రూ.25వేల ఆర్థిక సహాయం అందించి ఆయన భౌతిక కాయం వద్ద నివాళ్లర్పించారు.




## సుధాకర్‌రావు మృతి జర్నలిజానికి తీరని లోటు

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:



సీనియర్ జర్నలిస్టు టీయూడబ్ల్యూజే(ఐజేయు) ఉమ్మడి వరంగల్ జిల్లా కోశాధికారి మారబోయిన సుధాకర్‌రావు గుండుపోటుతో శనివారం రాత్రి హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రికిలో చికిత్స పొందుతూ మృతిచెందారు. ఆదివారం సుధాకర్‌రావు మృతదేహును జర్నలిస్టుల సందర్శన కోసం గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్‌లో కొద్ది సేపు ఉంచారు. ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు, వేముల నాగరాజు, బొల్లారం సదయ్యలు, ప్రెస్‌క్లబ్ తరుపున 25వేల రూపాయలను ఆర్థిక సహాయం సుధాకర్‌రావు కుటుంబ సభ్యులను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు నగునూరి శేఖర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విరహత్ అలీ, హైదరాబాద్ ప్రెస్‌క్లబ్ కోశాధికారి రాజేష్‌గౌడ్, రాష్ట్ర కార్యదర్శి గాదిపెల్లి మధుగౌడ్, నాయకులు దాసరి కృష్ణారెడ్డి, హన్మకొండ అధ్యక్ష కార్యర్శులు గడ్డం రాజిరెడ్డి, తోట సుధాకర్, వరంగల్ జిల్లా అధ్యక్షులు, శ్రీరామ్‌చందర్‌రావు, ప్రధాన కార్యదర్శి మట్ట దుర్గాప్రసాద్, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు ఆడెపు సాగర్, ప్రెస్‌క్లబ్ మాజీ అధ్యక్ష కార్యదర్శులు పీవీ మధన్‌మోహన్ కే.నారాయణరెడ్డి, గడ్డం కేశవమూర్తి, పిన్న శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బాలల బంగారు భవిష్యత్తే లక్ష్యంగా బాలరక్షక్ భవన్‌లు ఏర్పాటు

**- ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్**

ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:



నేటి బాలలే రేపటి నవ భారత నిర్మాతలు బాలల శ్రేయస్సే లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసిఆర్ వారి బంగారు భవిష్యత్తు కొరకు బాల రక్షక్ భవన్‌లు ఏర్పాటు చేసారని ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. వరంగల్ నగర పాలక సంస్థ దగ్గర రెండు రోజుల క్రితం ఆక్సిడెంట్‌లో తల్లిని కోల్పోయి నిస్సహాయ స్థితిలో ఉన్న చిన్నారుల విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న చిఫ్ విప్ వినయ్‌భాస్కర్ తక్షణమే స్పందించి హుటాహుటిని జిల్లా బాల రక్షక అధికారులతో కలిసి వెళ్లి చిన్నారులు స్థితిగతులు తెలుసకొని వారి రక్షణ, బంగారు భవిష్యత్ కొరకు చీఫ్ విప్ స్వయంగా వెళ్లి లష్కర్ బజార్‌లోని బాల రక్షక్ భవన్ చేర్పించి వారి వారి భవిష్యత్తును తీర్చిదిద్దాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బాలల రక్షణ జిల్లా అధికారి సంతోష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఉన్నత చదువులకై ఉత్తరాది రాష్ట్రాలకెళ్లి ఉన్మాదులుగా మారుతున్న యువత..!

**- గంజాయి కట్టడి చేయడంలో అక్కడి ప్రభుత్వాలు విఫలం - ఉత్తరాధి నుండి దక్షిణాది ర్త్రాషాలకు పాకిన గంజాయి నిషా..? - భవిష్యత్తే లేకుండా ఇక్కడి యువత మనుగడ...?**



**ప్రభాతవార్త- నల్లబెల్లి:**
గత 30 సంవత్సరాల క్రితం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తమిళనాడు రాష్ట్రంలో పిలిస్తే పలికే విధంగా గంజాయి సాగు, విక్రయాలు, రవాణాలు, కోకొల్లోలుగా జరిగేవి. ఇది జగమెరిగిన సత్యం. నాటి నుండి నేటి వరకు ఉన్న పాలకులు ఈ దక్షిణాది రాష్ట్రాలలో పూర్తిగా గంజాయి సాగు, రవాణాపై ఉక్కుపాదం మోపి నామరూపాలు లేకుండా చేసిన ఘనత పోలీసుల సహకారంతో జరిగింది. ఇది ఎవ్వరు నమ్మిన నమ్మకపోయినా యదార్ధ సంఘటన. ప్రస్తుతం దేశంలోని ఉత్తరాది రాష్ట్రాలైన హర్యాన, ఉత్తంప్రదేశ్, బీహార్, గుజరాత్, పంజాబ్, రాష్ట్రాలలో గంజాయి సాగు వేల ఎకరాలల్లోనే కాదు లక్షల ఎకరాల్లో అక్కడ సాగు అవుతున్నా పట్టించుకునే ఆ రాష్ట్ర ప్రభుత్వాలు... కేంద్రం ఏమి కట్టడి చేయకపోవడంతో దేశవ్యాప్తంగా మళ్లీ ఈ గంజాయి నిషా దిన దిన ప్రవర్ధమానమైన వ్యాపిస్తుందని పలువురు మేదావుల ఆవేదన...

దక్షిణాది రాష్ట్రాల నుండి ఉన్నత చదువుల కోసం గుజరాత్, హర్యానా, ఉత్తరప్రదేశ్, బీహార్, పంజాబ్ రాష్ట్రాలకు వెళ్లిన యువత 77 శాతం ఈ గంజాయి, హిరాయిన్ లాంటి మత్తు పదార్ధాలతో పాటు గుట్కా కైనీ, లాంటి వాటికి అలావాటు పడి తమ ఉజ్వల భవిష్యత్‌ను కోల్పోవడంతో పాటు ఉన్నత చదువులకు అని వెళ్లి ఉన్మాదులుగా మారుతున్నారని పలువురు మేదావులు, విద్యావంతులు ఆ ప్రాంతాలకు విహారయాత్రల కోసం వెళ్లిన క్రమంలో కంటపడిన సంఘటనలు పలువురిని కంటతడి పెట్టిస్తున్నాయి. ఈ నేపథ్యంలో దేశ భవిష్యత్ నేటి యువత చేతిలో ఉందని సభలు, సెమినార్‌లలో చెబుతున్న పాపలకులు ఇలాంటి గంజాయి నిషాకు యువత అలవాటు పడుతుందన్న విషయాన్ని గమనించక పోవడం బాదాకరం. ఉత్తరాధి రాష్ట్రాలకు విహార యాత్రకు వెళ్లిన దక్షిణాది రాష్ట్రాల యాత్రికులు ఇదేంటి ఇక్కడ గంజాయి సాగును కట్టడి చేయరా...! ఇక్కడి పాలకులు, నిఘా వ్యవస్థ ఏమి చేస్తుందని వారు అక్కడి స్థానికులను అడిగితే ఈ గంజాయి పెంపకం సాదు సంఘవుల కోసమే అని పాలకులు చెబుతున్నారని అని వారి బాషలో చెప్పడం ఆ యాత్రికులను ఆశ్చర్యానికి గురి చేసింది. ఇదిలా ఉండగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, కేరళ, రాష్ట్రాల్లోని ఆయా ఉన్నత చదువులకు సంబందించిన యూనివర్సిటీలకు ఉత్తరాధి రాష్ట్రాల నుండి గంజాయి అతి రహస్యంగా రవాణా కావడంతో ఇక్కడి యువత ఆ నిషాకు బానిసై ఉజ్వల భవిష్యత్‌ను కోల్పోయి ఉన్మాదులుగా మారడం పరిపాటిగా మారింది. ఈ నేపథ్యంలో గత నాలుగు సంవత్సరాల నుండి దక్షిణాది రాష్ట్రాలలో ఆయా మెడికల్ కళాశాలలు, తదితర కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో ఉన్నత చదువులు చదువుతున్న మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయి. ఇటీవల దక్షిణాది రాష్ట్రాలలో గుట్కా, కైనీ, జర్దా, తంబాకు లాంటి పదార్ధాలపై కట్టుదిట్టమైన ఉక్కు పాదం మోపినప్పటికి ఉత్తరాధి రాష్ట్రాల ఆయా కంపెనీల యజమానులు భారత అత్యున్నత న్యాయ స్థానం ద్వారా అనుమతి తెచ్చుకోవడంతో మళ్లీ దక్షినాది రాష్ట్రంలో పైన తెలిపిన పదార్ధాలు మార్కెట్లలో కోకొల్లలుగా కనపడుతున్నాయి. ఇప్పటికైనా ఉత్తరాది రాష్ట్రాల ప్రభుత్వాలు, కేంద్ర ప్రభుత్వం ఈ గంజాయి సాగు, గుట్కా తదితర విక్రయాలపై ఉక్కు పాదం మోపి దేశంలోని యువతకు మంచి భవిష్యత్‌ను అందించే విధంగా చర్యలు చేపట్టాలని పలువురు విద్యావంతులు పేర్కొంటున్నారు.

ఉత్తారాది రాష్ట్రాలకు ఉన్నత చదువుల కోసం వెళ్లిన యువత ఎక్కువ శాతం ఈ మత్తు పదార్ధాలకు అలవాటు పడటమే కాక తమ ఇండ్లలోకి తిరిగి వచ్చేటప్పుడు ప్యాకెట్ల రూపం లో గంజాయిని తీసుకొచ్చి సిగిరెట్, బీడీలలో ఉన్న పొగాకును తొలగించి అందులోని ఎండిన గంజాయిని ఆ గొట్టాలలో నింపి సిగిరేట్ రూపంలో పొగను పీలుస్తూ ఆస్వాదిస్తున్నారు. ఇదేంటని సంబందిత విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తే వారిపై సైతం దాడి చేసిన సంఘటనలు కోకొల్లోలుగా కనిపిస్తున్నాయి. వరంగల్ ఉమ్మడి జిల్లాలో ఆత్మకూరు, నల్లబెల్లి, ములుగు మండలం, భూపాలపల్లి, రఘునాథపల్లి, శాయంపేట, నెక్కొండ, నర్సంపేట, హసన్‌పర్తి, జనగామ, మహబూబాబాద్, కురవి, ఎల్కతుర్తి మండలాలతో పాటు (త్రినగరి) హన్మకొండ, వరంగల్, ఖాజీపేట పట్టణాలలో ఉన్న కొంత మంది యువత ఈ గంజాయి, హెరాయిన్‌లకు అలావాటు పడి ఎప్పటికి మత్తులో మునిగి తేలడం కనిపిస్తున్నాయని పలువురు విశ్వాసనీయంగా తెలిపారు. ఏదేమైనా ఇలాంటి అలవాట్లకు బానస కాకుండా ఇక్కడి ప్రభుత్వాలు, ఉత్దరాధి ప్రభుత్వాలు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టి బంగారు భవిష్యత్ కోసం ఎదురు చూసే యువతి యువకులను కాపాడాల్సిన బాధత్యత ఎంతైనా ఉందని పలువురు మేదావులు, విద్యావంతులు ప్రభాతవార్తతో పేర్కొన్నారు. నేటి యువతకు రేపటి భవిష్యత్ లేకుండా పోతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

# నర్సంపేట వార్త

## కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



**నర్సంపేట, మార్చి 5, ప్రభాతవార్త**
కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన పరిచే విధంగా బిజెపి కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలని బిజెపి పట్టణ అధ్యక్షులు బాల్నె జగన్ అన్నారు. ఆదివారం ప్రధాని నరేంద్రమోడీ బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్ పథకం పేద ప్రజలకు ఒక కుటుంబం ప్రతీ సంవత్సరం ఐదు లక్షలు హెల్త్ పరంగా కార్పొరేట్ హాస్పిటల్లో వాడుకునే విధంగా ప్రధాని నరేంద్రమోడి ప్రవేశపెట్టారన్నారు. గత రెండు సంవత్సరాల క్రితం ఈ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఇంప్ల్యూమెంట్ చేయకుండా అడ్డుకుంటుందన్నారు. దాంతో ఈ రాష్ట్ర ప్రజలు ఆరోగ్య సమస్యలతో బాదపడుతుంటే చూసి చూడనట్లు బీఆర్ఎస్ పాలన నడుస్తుందన్నారు. బిజెపి పట్టణ నాయకులు ప్రతీ బూత్‌లలో మీ సేవ వారి సహకారంతో రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుందన్నారు. తెల్ల రేషన్ కార్డు కలిగిన వారు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రమేష్‌పాండ్య, ప్రవీణ్, చక్రపాణి, సుధాకర్, రవి, రమేష్, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## వికలాంగుల బస్‌పాస్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలి

**దుగ్గొండి, మార్చి 5, ప్రభాతవార్త**
వికలాంగుల బస్‌పాస్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని నర్సంపేట డిపో మేనేజర్ విజయమాధురి అన్నారు. మండలంలోని గిర్నిబావిలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని ఆమె మాట్లాడుతూ నర్సంపేట ఆర్టీసి డిపో ఆధ్వర్యంలో ముద్దునూరు, పోనకల్, నాచినపల్లి గ్రామాల్లో వికలాంగుల బస్‌పాస్ మేళా జరుగుతుందన్నారు. వికలాంగుల కన్సీజన్ బస్‌పాస్ కోసం సదరం క్యాంపు సర్టిఫికేట్ ఆధార్‌కార్డు, ఒక పాస్‌ఫోటో జిరాక్స్ కాపీలు, 50 రూపాయలు తీసుకొని రావాలన్నారు. అర్హులైన ప్రతి వికలాంగుడు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ రిలేషన్ కోఆర్డినేటర్ ఎస్ రవీందర్ మాధవ్‌లు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న మిత్రునికి చేయూత

**చెన్నారావుపేట, మార్చి 5, ప్రభాతవార్త**



మండలంలోని కోనాపురం గ్రామంలో ఆపదలో ఉన్న మిత్రునికి తోటి స్నేహితులు తమవంతు సహాయం అందించారు. గ్రామానికి చెందిన దొంగల రాజ్‌కుమార్ అనారోగ్యానికి గురై హైదరాబాద్‌లోని నీమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఇటీవలే ఇంటికి చేరుకున్నారు. ఈ మేరకు విషయం తెలుసుకున్న 2003-2004 విద్యాసంవత్సరంలో జాగృతి విద్యానికేతన్ పాఠశాల విద్యార్థులు గ్రామానిక చేరుకొని మిత్రున్ని పరామర్శించారు. ఆయన ఆరోగ్య క్షేమాన్ని తెలుసుకొని మనోధైర్యం కల్పించారు. తమవంతు సహాయంగా రూపాయలు పదివేల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో మిత్రులు పల్లకొండ తిరుపతి, వల్ల వేణు, పులుచేరు రాజేందర్, కెంచ ప్రవీణ్, అన్న వీరేంద్ర, బందెల సురేందర్‌రెడ్డి, కర్రె రాజ్‌కుమార్, వైనాల రాజు, కెంచ అనిల్, రాజేందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# ఉపాధిహామి పథకాన్ని నిర్వీర్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

**నర్సంపేట, మార్చి 5, ప్రభాతవార్త**
కేంద్ర ప్రభుత్వం ఇటీవల ఉపాధిహామి పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్ర చూస్తుందని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల ఉపాధిహామి పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు చేస్తుందని అందులో భాగంగా ఇటీవల బడ్జెట్‌లో ఉపాధిహామి పథకానికి 33 వేల కోట్ల రూపాయలని తగ్తించి లేబర్ యాక్టు ప్రకారం ఇవ్వాల్సిన రోజు వారి కూలీ డబ్బులు ఇవ్వడం లేదన్నారు. గ్రామానికి అవసరమైన పనులను చేయించకుండా కేంద్రం చూపించిన పనులు మాత్రమే చేయాలని సర్క్యూలర్ జారీ చేసిందని ఉపాధిహామి పథకం నిధులు తగ్గించడం వల్ల చాలా మంది పేదలు ఇబ్బంది పడుతున్నారు.



వ్యవసాయ కూలికి రోజుకు 257 ఇవ్వాలని చట్టం ఉన్నప్పటికి ఏ ఒక్క కూలీకి 100లకు మించడం లేదు. పని ప్రదేశాల్లో కనీస మౌళిక సదుపాయాలైన (టెంటు, మంచిపేరు గడ్డపారలు, పారాలు, తట్టలు) అందించాలి. బిజెపి వల్ల కేంద్ర ఆర్ధిక పరిస్థితి తిరోగమనపడుతుందని కేసిఆర్ ప్రభుత్వం గ్రామీణ ఆర్ధిక పరిస్థితి అభివృద్ధి చేయాలని ప్రయత్నం చేస్తుంటే కేంద్రం ఉపాధిహామి నిధులు తగ్గించింది. కనీస వేతన చట్టం ప్రకారం 8గంటలు పని చేసిన కూలీకి 480 ఇవ్వాలని ఉన్నప్పటికి ఉపాధిహామి కూలీలకు మాత్రం కనీస కూలీ అందటం లేదన్నారు. వ్యవసాయ రంగానికి ఉపాధిహామి పథకం అనుసందానం చేయాలని అసెంబ్లీ సాక్షిగా తీర్మానం చేసిన కూడా కేంద్రం పట్టించుకోవడం లేదు. అసెంబ్లీ తీర్మానం అమలు చేయాలని, ఈ నెల 9 నుండి 15 వరకు వారం రోజుల పాటు కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రికి ఉత్తర యుద్ధం ద్వారా ఉత్తరాలు రాసి నిరసన తెలియజేయాలని రైతులకు ప్రజాప్రతినిధులకు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

# నిరవదిక సమ్మెను విజయవంతం చేయాలి



**నర్సంపేట, మార్చి 5, ప్రభాతవార్త**
రెండు రోజులు దేశవ్యాప్త నిరధిక సమ్మెను విజయవంతం చేయాలని వరంగల్ ఏఐజిడిఎస్ ప్రాంతీయ డివిజన్ కార్యదర్శి గోగుల రాజేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం షాబుద్దీన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ స్థానిక సమస్యల గురించి చర్చించారు. డైరెక్టర్(డీజీ) నిర్భంధమైన టార్గెట్ల ఆర్డర్ గురించి ప్రతిఘటించారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండి ఖాదర్‌హుస్సేన్, వరంగల్ ప్రాంతీయ నాయకులు యాదగిరి, యం.రవీందర్, చింత సదానందం, వెంకన్న, శ్రీకాంత్‌గౌడ్, వడ్లకొండ రాజుకుమార్‌గౌడ్, సూరయ్య, ఎండి. యాకుబ్‌పాషా, రమణ వేల్పుల శ్రీకాంత్, కొత్తగూడ, గ్రామీణ తపాలా ఉద్యోగులు పాల్గొన్నారు.

# మహిళలు హక్కుల కోసం ఉద్యమించాలి

**-ఐద్వా ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి**




**గోవిందరావుపేట ప్రభాతవార్త:** మహిళలు తమ న్యాయమైన హక్కుల కోసం ఉద్యమించాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి పిలుపునిచ్చారు. ఆదివారం మండల పరిధిలోని పసర గుడిసవాసుల కేంద్రాన్ని ఆమె సందర్శించారు. అనంతరం కడారి నాగరాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో సాకలి ఐలమ్మ మల్లు స్వరాజ్యం లాంటి వారు కీలక పాత్రం పోషించారని అని ఆమె అన్నారు. నాటి నుండి నేటి వరకు మహిళలేని పోరాటం లేదని ఆమె అన్నారు. ప్రధానంగా మహిళలకు గృహ అవసరం ఉంటుందన్న విషయాన్ని ప్రభుత్వాలు గుర్తించాలని అన్నారు. గూడు లేని ప్రతి కుటుంబానికి ఇల్లు నిర్మించి ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. రాష్ట్రంలో అనేక కేంద్రాలలో ఇంటి స్థలాల కోసం మహిళలు ఆందోళన చేస్తున్నారని ఆమె తెలిపారు. పసరలో గత 40 రోజులుగా మహిళలు ఇంటి స్థలాల కోసం ఉద్యమించడం అభినందనీయమని ఆమె తెలిపారు. మహిళలు చేస్తున్న ఈ పోరాటాలను ప్రభుత్వం వెంటనే గుర్తించి సమస్య పరిష్కారం చూపాలని అననఆనరు. మహిళా సంఘం సంపూర్ణ మద్దతు తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఇంటి స్థలాలకు పట్టాలు ఇవ్వాలని, పక్కా ఇల్లు నిర్మించి ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ సదస్సులో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బిరెడ్డి సాంబిశివ, రత్నం, రాజేందర్, జిల్లా నాయకులు పొదిల్ల చిట్టిబాబు, గొంది రాజేష్, మండల కార్యదర్శి తీగల ఆగిరెడ్డి, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఆర్.వాసుదేవరెడ్డి, అంబాల పోషాలు, అంబాల మురళి, సప్పిడి ఆదిరెడ్డి, బొచ్చు సుంజీవ రెడ్డి, గుడిసె వాసుల, కమిటీ నాయకులు జుట్టుబోయిన రమేష్ రాజేశ్వరి, శారద, స్వరూప, సరిత, జ్యోతి, సువర్ణ, కవిత, జయ, రాజు, ఉరమేష్, సోహెల్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ కన్నాయిగూడెం మండల ముఖ్యకార్యకర్తల సమావేశం



**కన్నాయిగూడెం ప్రభాతవార్త** కన్నాయిగూడెం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ సుబ్బుల సమ్మయ్య ఆధ్వర్యంలో ముఖ్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా హాజరైన ములుగు జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షులు పల్లా బుచ్చయ్య, సుబ్బుల సమ్మయ్య మాట్లాడుతూ.. జిల్లా జడ్పీ చైర్మన్ ములుగు జిల్లా అధ్యక్షులు ఇంచార్జి కుసుమ జగదీష్ ఆదేశాల మేరకు ఆదివారం మండల కేంద్రంలో సమావేశం ఏర్పాటు చేశారు. పల్లా బుచ్చయ్య మాట్లాడుతూ.. మండలంలో సమస్యలు ఉన్నాయి. సమస్యలను జగదీష్‌కు తెలియజేస్తా అని అన్నారు. అలాగే ప్రభుత్వం అనేకమైన పథకాలు ప్రవేశ పెట్టాలని అన్నారు. కార్యకర్తలు నిరుత్సాహ పడద్దని అని సమస్యలు పరిష్కరించాలనిన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు కావేరి, చిన్ని కృష్ణ మాట్లాడుతూ.. మండల సమస్యలు జిల్లా కమిటీ తెలియజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పూజారి, సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ మధుకర్, ఎంపీటీసీ రాంబాబు, మఠం వెంకటేష్, గ్రామ కమిటీ అధ్యక్షులు, రాజన్నపేట గ్రామ కమిటీ, పోదెం శోన్, చిలుములు రాంబాబు, లక్ష్మీపురం తిరుపతి, ముప్పనపల్లి వెంకటయ్య, బుట్టగూడెం దేవర సుధాకర్, గుర్రవుల వాసంపెల్లి రాంబాబు, సర్పంచ్ ప్రభాకర్, కొంచెర్ల ముత్తయ్య, మల్లికార్జున్, మేడారం ట్రస్టు బోర్డు డైరెక్టర్ పోదెం శోభన్‌బాబు, ఎసీసీ సెల్ మండల అధ్యక్షులు మావూరి వెంకటయ్య, సీనియర్ నాయకుడు కావేరి సమ్మయ్య, కుమ్మరి నర్సింహారావు, మండల నాయకులు జనగాం శ్రీనివాస్, సీనియర్ నాయకులు జనగాం రవీందర్, బిళ్ళం శ్రీను, కుమ్మరి దుర్గరావు, బోసోలా చిన్న మల్లయ్య, కావేరి నర్సింగరావు, పెద్దోళ పోషయ్య, సూర్యారావు, జనగాం పతి, కిషోర్, కాలువచర్ల నర్సింగరావు, తాటి కనక సేన తదితరులు పాల్గొన్నారు.

# మేడారంలో బాల్య స్నేహితుల ఆత్మీయ సమ్మేళనం

**తాడ్వాయి, మార్చి 5, ప్రభాతవార్త :** ములుగు జిల్లా తాడ్వాయిలోని మేడారం సమ్మక్క-సారలమ్మల సన్నిధిలో వెంకటాపూర్ మండలం లోని లక్ష్మీదేవిపేట గ్రామానికి చెందిన బాల్య స్నేహితులు ఆది వారం ఆత్మీయ సమ్మేళనం జరిగి ంది. మొదట సమ్మక్క సారలమ్మలను దర్శించుకొని పసుపు కుంకుమలు, బంగారం సమర్పించి మొక్కుకున్నారు. అనంతరం వారు మేడారం సన్నిధిలో పాఠశాలలో తాము చదువుకున్న రోజుల్లో చిన్న నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకు న్నారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో బెంగళూరు పట్టణానికి చెందిన ప్రముఖ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి చెవుల అమరేందర్, మేడారం ట్రస్టుబోర్డు డైరెక్టర్ తండ రమేష్, సింగిల్ విండో డైరెక్టర్ చంద్రగిరి రాజయ్య, పీఆర్టీయుటిఎస్ రాష్ట్ర నాయకులు పెండ్యాల సలేంద్రంలు, రాధాక్రిష్ణ సిమెంట్ ఏజెన్సీ డీలర్ పోలోజు రాధాక్రిష్ణ, రైతు



నాయకులు పూంద్ర కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# దశదిన కర్మలకు హాజరైన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు



**మంగపేటరూరల్ ప్రభాతవార్త:** మంగపేట మండలం పాలయిగూడెం గ్రామానికి చెందిన మంగపేట పిఏసిఎస్ చైర్మన్ తోట రమేష్ నాగమ్మ అయినా తోట అనసూర్యమ్మ(102) మృతి అనారోగ్యంతో ఇటీవలే మృతి చెందగా ఆదివారం దశదిన కర్మలకు హాజరై తోట అనసూర్యమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి పవిత్రిమైన ఆత్మకు శాంతి చేకూరాలని మనస్పూర్తిగా దేవున్ని ప్రార్ధించారు. అదేవిధంగా కుటంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన ములుగు జిల్లా జడ్పీవైస్ చైర్మన్ బడే నాగజ్యోతి, మండల పార్టీ అధ్యక్షులు మంగపేట కుడుముల లక్ష్మినారాయణ, రైతు బంధు జిల్లా సభ్యులు వచ్చే శేషగిరిరావు, మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్, మండల రైతు కో ఆర్డినేటర్ సామా మోహన్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ సిద్ధంశెటిట వైకుంఠం, పీఏసీఎస డైరెక్టర్ నర్రా శ్రీధర్, మండల నాయకులు యడ్లపల్లి నర్సింహరావు, పోలిన హరిబాబు, చిట్టీమల్ల సమ్మయ్య, కటికనేని సత్యనారాయణ, తిరుపతి, తాడ్వాయి జాగృతి మహిళా మండల అధ్యక్షురాలు స్వరూప, అన్ని గ్రామ కమిటీ అధ్యక్షులు, బిఆర్ఎస్ పార్టీ సభ్యులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## మృతుని కుటుంబానికి పరామర్శ ఆర్థిక చేయూత



**గోవిందరావుపేట ప్రభాతవార్త:** గోవిందరావుపేట మండలంలోని రాంనగర్ పంచాయతీ ఎల్బీనగర్ గ్రామానికి చెందిన సనప రఘువరన్ ఇటీవల ప్రమాదంలో మృతి చెందగా ఆదివారం బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సురపనేని సాయికుమార్, మండల వైస్ ఎంపీపీ సూది రెడ్డి స్వప్న లాక్ష్మారెడ్డిలు పరామర్శించి, ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా సాయి కుమార్, స్వప్న మాట్లాడుతూ.. చేతి అంది వచ్చిన కొడుకు ప్రమాదంలో మృతి చెందడం బాధాకరమని అన్నారు. కుటుంబం ఒక పెద్ద దిక్కును కోల్పోయిందని, రఘువరన్ మృతి తీర్చలేని లోటు అని అన్నారు. రఘువరన్ కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని అన్నారు. ఇలాంటి క్లిష్ట పరిస్థితులు కష్టం వచ్చిన తాము సహాయ సహకారాలు అందించేందుకు ఎల్లవేళలా సిద్ధంగా ఉన్నామని అన్నారు. అనంతరం కుటుంబ సభ్యులకు రూ.2వేల నగదు, 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి లకావత్ నరసింహనాయక్, మండల మీడియా కన్వీనర్ పృధ్విరాజ్ ఉట్ల, మండల కో ఆప్షన్ సభ్యుడు ఎండి.బాబర్, దుంపలగూడెం సర్పంచ్ వాణి రాజునాయక్, ఎంపీటీసీ ఆలూరి శ్రీనివాస్, మేడారం ట్రస్ట్ బోర్డు డైరెక్టర్ వి.నాగరాజు, సీనియర్ నాయకులు అజ్మీర సురేష్, ఎన్.కృష్ణారావు, ఎస్.కృష్ణారావు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ఈసం రాజబాబు, నరసయ్య, సురేందర్, కే.జగదీశ్వర్‌రావు, పి.రామ్మోహన్రావు, ఎర్రయ్య, ఈసం శ్రీనివాస్, ఎస్.రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌హెచ్ఆర్సీ జాయింట్ సెక్రటరీగా రామ్మూర్తి

**అభినందనలు తెలిపిన సర్వర్ అహ్మద్, సలేంద్రం**

**ములుగు, మార్చి 5, ప్రభాతవార్త :**



తెలంగాణ రాష్ట్ర జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్‌హెచ్ఆర్సీ) జాయింట్ సెక్రటరీగా వెంకటాపూర్ మండలం లక్ష్మీదేవిపేట గ్రామానికి చెందిన పోలోజు రామ్మూర్తిని నియమిస్తూ ఆ సంఘం జాతీయ చైర్మన్ ఎండీ. మహ్మద్ యాసిన్ ఉత్తర్వులు జారీచేశారు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డా.మొగుళ్ల భద్రయ్య ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యవర్గాన్ని జాతీయ చైర్మన్ ఎండీ. మహమ్మద్ యాసిన్ ఆదివారం ప్రకటించారు. ఈ సందర్భంగా రామ్మూర్తి మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో పదవిని కట్టబెట్టిన ఎండీ . యాసిన్‌కు, డా. మొగుళ్ల భద్రయ్యలకు కృతజ్ఞతలు తెలిపారు. జాతీయ మానవ హక్కుల కమిటీ సిద్ధాంతాలను పాటిస్తూ ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పేద ప్రజల సమస్యలను పరిష్కరించడానికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. కాగా ఈ సందర్భంగా రామ్మూర్తి నియామకం పట్ల కలాం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎండీ . సర్వర్ అహ్మద్, ఆర్గనైజింగ్ సెక్రటరీ పెండ్యాల సలేంద్రం, టియుడబ్ల్యూజెయు జిల్లా నాయకురాలు, సీనియర్ జర్నలిస్టు పెండ్యాల ఇందిరా దేవి అభినందనలు తెలిపారు.

# బ్రహ్మాండంగా స్వామి వారి బ్రహ్మోత్సవాలు

## ఈ నెల 8వరకు శ్రీ వెంకటేశ్వరస్వామి ఉత్సవాలు

## భక్తులకు సకల సౌకర్యాలతో ఏర్పాట్లు పూర్తి



**నర్సింహులపేట, మార్చి 5, ప్రభాతవార్త**


మండల కేంద్రంలోని ఇంద్రకీలాద్రీ పర్వతంపై చిన్నతిరుపతిగా పేరుగాంచిన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం బ్రహ్మోత్సవాలకు ఆలయ కమిటీ నేతృత్వంలో ముస్తాబు చేశారు.

### ఐదు రోజులపాటు బ్రహ్మోత్సవాలు

మండల కేంద్రంలోని ఇంద్రకీలాద్రీపై వెలిసిన శ్రీపద్మావతి అలివేలు మంగమ్మ సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ప్రతియేట నిర్వహిస్తారు. ఇందులో బాగంగానే ఈ నెల 4నుండి 9వరకు వేదమంత్రోచ్చాయల మద్య మహా వైభోవంగా నిర్వహించబడుతుందని ఆలయ చైర్మెన్ బొల్లం రమేష్‌తోపాటు పాలకవర్గ సభ్యులు తెలిపారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆదివారం రాత్రి తొళక్కము, సేవాకాలం 6న బిందే తీర్థం, ప్రభోదిక, ప్రబంధ సేవాకాలం రాత్రి 8 గంటలకు పరమపదొత్సవం, తీర్ధ ప్రసాద గోష్టి 7న ఉదయం 8గంటలకు విశ్వకేనారాధన పుణ్యాహచనం, ఆంకురార్పణం, ద్వజారోహనం సాయిత్రం 4గంటలకు బేరిపూజ, దేవతాహ్వానం, హోమం బలిహరణం రాత్రి 8గంటలకు స్వామి వారి కళ్యాణ మహోత్సవం 8వ తేదిన పురవీధి సేవ తీర్ధ, ప్రసాద గోష్టి 9న పూర్ణాహుతి, ద్వజపట, ఉద్యాసన, చక్రతీర్థం, పుష్పయాగం, ఏకాంతసేవలు, ఉత్సవ పరిసమాప్తి జరుగుతుందని ఆలయ ప్రధాన ఆర్చకులు నందనాచార్యులు, అర్చకులు రాంబబు తెలిపారు.

### ఆలయం అభివృద్దికి అడుగులు

స్థానిక శాసన సభ్యులు రెడ్యానాయక్ గత సంవత్సరం బ్రహ్మోత్సవాల్లో స్వామి కళ్యాణం రోజు ఇచ్చిన హామిలో బాగంగా నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుండి రూ.5లక్షలు వెచ్చించి కళ్యాణ మండపం చుట్టు భక్తులు కూర్చొవడానికి సిసి రోడ్డు నిర్మాణం చేయించారు. కాటేజీల నిర్మాణం, విశ్రాంతి భవనం నిర్మాణం, చుట్టు ప్రహారి గోడ పనులు ఇప్పుడు ఇప్పడే రూపుదిద్దుకుంటున్నాయి. స్వామివారి ఆలయం పైన ద్వజస్థంబం నుండి ద్వారం వరకు బండలను వేశారు. విరాళ దాతలు ఖమ్మం పట్టణానికి చెందిన తల్లాడ రమేష్ అనే భక్తుడు ప్రతిసారి బ్రహ్మోత్సవాలకు లైటింగ్, పూల సామాగ్రిని అందిస్తున్నారు. గ్రామానికి చెందిన భక్తులు కోటగిరి చంద్రశేఖర్ గౌడ్, కాలుసాని దామోదర్‌రెడ్డి, అనుమాండ్ల రెడ్డిలు ఒకొక్కరు రూ.10వేల చొప్పున అందచేసినట్లు



ఆలయ చైర్మెన్ రమేష్ తెలిపారు. ప్రత్యేక నిధులు సమకూర్చి దేవాలయాన్ని అభివృద్ధి పరచాలని, పూర్వ వైభవం తీసుకరావాలని మండల ప్రజలు కోరుతున్నారు.



### బ్రహ్మాండంగా స్వామి వారి బ్రహ్మోత్సవాలు

శ్రీపద్మావతి అలివేలు మంగమ్మ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణంతోపాటు గత నాలుగు రోజులపాటు నిర్వహించే బ్రహ్మోత్పవాలను అంగరంగ వైభోవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశాం. ఈ బ్రహ్మోత్స వాలను విజయవంతం చేసెందుకు పరిసర ప్రాంతప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# మానసిక ఆరోగ్యానికి క్రీడలు అవసరం

## జిల్లా ఎస్పీ శరత్‌చంద్రపవార్



**మహబూబాబాద్, మార్చి05, ప్రభాతవార్త:**

మానసిక ఆరోగ్యానికి క్రీడలు ఎంతో అవసరం అని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ శరత్‌చంద్రపవార్ అన్నారు. గత రెండు రోజులుగా జిల్లాలోని ఎన్‌టిఆర్ స్టేడియంలో జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో పోలీసులు నిర్వహించిన క్రికెట్ పోటీలలో ఆదివారం మహబూబాబాద్ సబ్‌డివిజన్ జట్టు తొర్రూరు సబ్‌డివిజన్ జట్లు తలబడగా తొర్రూరుపై మహబూబాబాద్ విజయం సాదించింది. తొలుత బ్యాటింగ్ చేసిన తొర్రూరు జట్టు నిర్ణీత 15ఓవర్లలో 104పరుగులు సాదించగా అనంతరం బ్యాటింగ్ చేపట్టిన జిల్లా పోలీస్ జట్టు 104పరుగులు చేసి టఫ్ చేయగా సూపర్ ఓవర్‌లో 6పరుగులకు గాను 7పరుగులు తీసి మహబూబాబాద్ సబ్‌డివిజన్ విజయం సాదించింది. మహబూబాబాద్ జట్టు విజయంలో 31పరుగులు చేసి కీలకపాత్ర పోషించిన డోర్నకల్ సీఐ జూపల్లి వెంకటరత్నంకు బెస్ట్ బ్యాట్స్‌మెన్‌తో సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. నిత్యం విదుల్లో ఉంటూ ప్రజలకు సేవలు అందిస్తున్న వారికి మానసిక ఉల్లాసం కలిగించాలని ఉద్దేశంతో ఈ క్రీడలు నిర్వహించినట్లు ఎస్పీ శరత్‌చంద్రపవార్ తెలిపారు.

# ఈదునూరికి వెంకటేశ్వర్లుకు రాష్ట్ర స్థాయి పురస్కారం



**నెక్కొండ, మార్చి 5, ప్రభాతవార్త**

నెక్కొండ మండలానికి చెందిన డా.ఈదునూరి వెంకటేశ్వర్లు రచయిత కాకతీయ విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ పొందిన సందర్భంగా కరీంనగర్ జిల్లా కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర సామాజిక రచయితల సంఘం ఆధ్వర్యంలో విశిష్ట పురస్కారంతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, రావుల రాజేశం, కమిడి, సతీష్‌రెడ్డి, జడ్పిచైర్ పర్సన్, విజయ సినీ, గేయ రచయిత వడ్డెపెల్లి కృష్ణ, ప్రముఖ రచయిత శంకర్‌నారాయణ తదితరులు ఈ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రైతుసంక్షేమమే సీఎం కేసీఆర్ ధ్యేయం

## సహకార భవన్‌ను ప్రారంభించిన మంత్రి ఎర్రబెల్లి

**తొర్రూరు రూరల్, మార్చి05, ప్రభాతవార్త**

నిత్యం రైతులకు గురించి ఆలోచిస్తూ రైతు సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి కేసీఆర్ పనిచేస్తున్నారని రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. ఆదివారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా తొర్రూరు కార్యాలయ భవనం, 1500మెట్రిక్ టన్నుల సామార్థ్యం గల గోదామును వరంగల్ డిసిసిబి, స్కాబ్ వారి ఆర్థిక సహకారంతో 96.62లక్షల వ్యయంతో నిర్మించిన గోదాం భవనం, కార్యాలయ భవనం, 24లక్షలతో రైతుసేవా కేంద్రం, క్యాష్‌కౌంటర్‌ను మంత్రి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తొర్రూరు పిఎసిఎస్‌లో మొత్తం 10031మంది రైతులు సభ్యులుగా ఉన్నారని, మొత్తం సభ్యుల వాటా 1కోటి 45లక్షలు కాగా సంఘం ద్వారా రుణం పొందిన 2248మందికి 14.37కోట్లను అందజేయడం జరిగిందన్నారు. గతంలో ఎలా ఉంది.. ఇప్పుడు ఎలా ఉంది.. సమీక్షించుకోవాలని, ప్రతి సొసైటికి ఎకరం భూమిని అందజేయడమైందన్నారు. సీఎం కేసీఆర్ వల్ల రైతు అత్యంత సంతోషంగా ఉన్నాడని గతంలో రైతులు తీవ్ర ఆందోళనతో అయోమయంలో ఉండేవారన్నారు. సీఎం కేసీఆర్ ఒకవైపు రైతులకు మేలు చేస్తుంటే కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం కీడు చేస్తుందని రైతుల మొటార్లకు మీటర్లు పెట్టాలని కేంద్రం కుట్రపన్నుతుందని విమర్శించారు. సీఎం కేసీఆర్ వల్ల ఇవ్వాల రాష్టం సస్యశ్యామలం అయిందని భూగర్భ జలాలు పెరిగాయన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, పిఎసిఎస్ చైర్మన్ హరిప్రసాద్, ఏఎంసి చైర్మన్ శాంత, ఛత్రునాయక్, ఖుర్షిద్, డిఎం కృష్ణవేణి, ఎంపీపీలు రాజేశ్వరి, డైరెక్టర్లు, రైతులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పథకాలు

# పేదింటి ఆడబిడ్డలకు కొండంత భరోసా

## ద్విచక్ర వాహనంపై ఎమ్మెల్యే నేరుగా లబ్ధిదారులింటికి

## జర్నలిస్టు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

**ప్రభాతవార్త- పోచమ్మమైధాన్:**

గ్రేటర్ వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 12, 13వ డివిజన్లలో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ స్వయంగా ద్విచక్ర వాహనంపై లబ్ధిదారులింటికి స్వయంగా వెళ్లి కళ్యానలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందించి వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డల పెళ్లికి భరోసా కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ అని ఆడపడుచుల పెళ్లికి ఇంటికి పెద్దగా సీఎం కేసీఆర్ ప్రభుత్వం ద్వారా కట్నంగా లక్ష నూటపదహారు రూపాయలు ఆడబిడ్డలకు కేసీఆర్ ఇస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు. ఆడపిల్ల పెళ్లి నుండి కాన్పు వరకు కేసిఆర్ అందిస్తున్న సంక్షేమ ఫలాలు భారతదేశంలో ఏ రాష్ట్రంలో ఏ నాయకుడు చేయలేని విధంగా అభివృద్ధి చేయడం బీఆర్ఎస్ ప్రభుత్వం లక్ష్యమని ఆ దిశగా ముందుకు సాగుతున్నామన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో కేటిఆర్ మార్గ నిర్దేశనంలో నియోజకవర్గాన్ని గొప్పగా అభివృద్ధి చేసుకుంటున్నామని గుర్తు చేశారు.

### జర్నలిస్టు కుటుంబాలకు అండగా ఎమ్మెల్యే....

ఇటీవల మృతి చెందిన ఉర్దు రిపోర్టర్ యూసుఫ్ షరీఫ్ కుటుంబానికి ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉద్దు రిపోర్టర్ అయిన గత 20 సంవత్సరాల నుండి రిపోర్టర్‌గా సేవలందిస్తున్న యూసుఫ్ షరీఫ్ మరణించడం చాలా బాధాకరమని ఆయన కుటుంబానికి మేము ఎల్లప్పుడు అండగా ఉంటామని అలాగే డబుల్‌బెడ్ రూమ్ ఇండ్లు ఆయన కుటుంబానికి ఇస్తామని హామి ఇవ్వడం జరిగింది. అనంతరం ప్రముఖ సీనియర్ జర్నలిస్టు 10 టీవీ రిపోర్టర్ వెలగందుల అజయ్‌కుమార్ కాలు విరిగిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే నరేందర్ ఇంటికి వెళ్లి అజయ్ ఆరోగ్య క్షేమ సమాచారం అడిగి తెలుసుకొని అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కావటి కవిత, రాజుయాదవ్, సురేష్, జోషి బాలిన సురేష్, చింతాకుల సునీల్, వ్యాపారవేత్త మల్లారెడ్డి, డివిజన్ అధ్యక్షులు ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## కాపు ఫైనాన్స్ కార్పొరేటర్ ఏర్పాటుకు కృషి చేయండి

### రాష్ట్ర యూత్ సెక్రటరి కొరివి పరమేష్‌పటేల్

ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:

మున్నూరు కాపు రాష్ట్ర యూత్ ఆర్గనైజింగ్ సెక్రటరి కొరివి పరమేష్ పటేల్ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గంలోని 13 డివిజన్‌లలో కమిటీ కార్యవర్గానికి నియామక పత్రాల్ని అందజేసిన మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండా దేవయ్యపేటల్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్నూరు కాపు ప్రజాప్రతినిధులు అంతా మున్నూరు కాపు ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేసే దిశగా చొరవ చూపాలని ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు ద్వారా మున్నూరు కాపు నిరుద్యోగ యువతి, యవకులను ఆర్థికంగా ఎదగడానికి అవకాశం ఉంటుందని ముఖ్యంగా యువత విదేశీ విద్య చదవడానికి ఫైనాన్స్ కార్పొరేషన్ ఎంతో ఉపయోగపడటమే కాకుండా బాలబాలికలకు జిల్లా కేంద్రాల్లో వసతి గృహాలు ఏర్పాటు చేయడానికి అవకాశం ఉంటుందని వారు తెలిపారు. త్వరలో హైదరాబాద్‌లో ఏర్పాటు చేయనున్న మున్నూరుకాపు బహిరంగ సభకు కాపు యువత ఒకటై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వరంగల్, హన్మకొండ, ములుగు జిల్లాలో యూత్ కమిటీ ఇంచార్జిగా మున్నూరుకాపు రాష్ట్ర యూత్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కొరవి పరమేష్‌ను నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజనాల శ్రీమరి, కటకం పెంటయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు, గైనేస్ రాజన్, గౌరవ అధ్యక్షులు బండి కుమారస్వామి, రాష్ట్ర కార్యదర్శి పెరికేరి శ్రీధర్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరి తదితరులు పాల్గొన్నారు.



## సాంఘీక సంక్షేమ హాస్టల్ విధ్యార్థుల పట్ల నిర్లక్ష్యం

### మంచినీల్ల కోసం వెల్లి కాలు విరగ గొట్టుకున్న బాలుడు

ఎల్కతుర్తి ప్రభాతవార్త మార్చి 05:



మండల కేంద్రం గోపాల్‌పూర్ గ్రామంలో గత మూడు ధశాబ్ధాలుగా నడుస్తున్న సాంఘీక సంక్షేమ హాస్టల్ విధ్యార్థుల పట్ల నిర్లక్ష్యం కోనసాగుతూనే ఉంది. తాజాగా ఓ విధ్యార్థి మంచి నీల్లకోసం వెల్లి కాలు విరగగొట్టుకున్న ఘటన వెలుగులోకి వచ్చింది. హాస్టల్ అధ్యాపకులు నిత్యం పిల్లల సంరక్షణ చూసే వార్డెన్ పిల్లలకు సేవ చేయాల్సింది పోయి పిల్లలకు పని చెప్పడంతో ఇలాటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయిని విధ్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. హాస్టల్‌లో వార్డెన్ లేని సమయంలో పని చేస్తున్న రాము అనే వర్కర్ 9వ తరగతి చదువుకునే ఇమ్మడి సుశాంత్ మంచి నీల్లు తెమ్మని ఆదేశించడంతో బైక్‌పై వెల్లి వాటర్‌క్యాన్ తెచ్చే క్రమంలో స్కిడ్ అయ్యి పడడంతో కాలు విరిగినట్టుగా తోటి విధ్యార్థులు చెబుతున్నారు. హాస్టల్‌లో చదివే విధ్యార్థులు బైక్‌పై వెల్లి మినరల్ వాటర్ క్యాన్ తేవాల్సిన అవసరం ఏముందని హాస్టల్ నిర్వాహకులు అద్యాపకులు ఏం చేస్తున్నారని స్థానికులు విధ్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నింస్తున్నారు. సంభందిత అధికారులు హాస్టల్ నిర్వాహకులపై వార్డెన్‌పై చర్యలు తీసుకోవాలని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరుతున్నారు.

## ఆదర్శవంగంగా హాసన్‌పర్తి ప్రభుత్వ పాఠశాల

### కితాబు ఇచ్చిన పూర్వ విధ్యార్థుల సంఘం



హసన్‌పర్తి ప్రభాతవార్త మార్చ్ 05:

ప్రభత్వు పాఠశాలలకు పూర్వ వైభవం రావాలంటే మండల కేంద్రంలోని హసన్‌పర్తి ప్రభుత్వ పాఠశాలను ఆదర్శవంతంగా తీసుకోవాలని మండలంలోని పూర్వ విధ్యార్థులు కితాబు ఇచ్చారు. ఆదివారం 1994.95 బ్యాచ్ పూర్వ విధ్యార్థులు సమావేశమై పండగ వాతవరనంలో పాత జ్ఞాపకాలతో ఇష్ఠాగోష్ఠి నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ప్రభుత్వ పాఠశాలలు మాత్రమే ఉండేవని అప్పుడు అందరం సమిష్ఠి కృషితో ఉపాధ్యాయుల మాటలు వేద వాక్కుగా భావించి చదివే వాల్లమని అందుకే ప్రస్తుతం ఒక్కొక్కరే ఒక్కో హోదాలో ఉన్నామని అన్నారు. ఆటలు పాటలు స్వేచ్చా స్వతంత్రం ఉండేవని ఇప్పుడూ చదువు ఒక్కటే భవిష్యత్తుగా పిల్లలను తయారు చేస్తున్నారని అందుకే పిల్లలు మానసిక ఒత్తిడికి లోనౌతున్నారని అన్నారు. ఇలాంటి ప్రభుత్వ పాఠశాలలకు పూర్వ విధ్యార్థులు హర్దికంగానే కాకుండా అన్ని విధాలుగా అండదండలు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో పూర్వ ప్రధానోపాధ్యాయులు సముద్రాల రామాచారి, ఉపాధ్యాయులు పట్టాభి నరేందర్, ఛాయాదేవి, పూర్వవిధ్యార్థులు ఒదెల నరేందర్, చెన్ను రవిచంద్ర, చెన్నూరు సరేంధర్, దాసరధన్ పెద్దమ్మ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ముల్కనూర్ బ్యాంక్ సంఘం సభ్యులకు అవగాహన సదస్సు

భీమదేవరపల్లి, ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని ముల్కనూర్ సహాకార బ్యాంక్ సభ్యులకు ఈ నెల 8నుండి 14వరకు అవగాహన కార్యక్రమం నిర్వహించ నున్నట్లు సంఘం జనరల్ మెనేజర్ ఎం.రాంరెడ్డి తెలిపారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ సహాకార సంఘాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలనే ఉద్దేశంతో హైద్రాబాద్ ఐసిఎం వారిచే ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. ఎండు బ్యాచులుగా విభజించామని మొదటి బ్యాచ్ ఉదయం 10గంటల నుండి ఒంటి గంట వరకు, రెండవ బ్యాచ్ రెండు గంటల నుండి సాయంకాలం 5గంటట వరకు జరుగుతుందని అన్నారు. సభ్మలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తామని ప్రతి ఒక్క సభ్యుడు హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని ఎలాంటి అనుమానాలు ఉన్నా అడిగి తెలుసుకోవాలని సూచించారు.

## మార్షియల్ ఆర్ట్స్ ఛాంపియన్ షిప్‌లో మండల విధ్యార్థులు



హసన్‌పర్తి ప్రభాతవార్త మార్చ్ 05:

ఇంటర్ ఓపెన్ మార్షియల్ ఆర్ట్స్ చాంపయన్ షిప్‌లో మండలంలోని ఎల్లాపూర్ విధ్యార్థులు కనబరిచారు. జపాన్ కరాటే చోటు కాయ్ టోర్నమెంట్స్ ఆర్గనైజర్స్ ఆద్వర్యంలో నిర్వహించిన ఈ పోటీలకు ముఖ్య అతిధిగా ఎం.సురేంధర్ బుడోకాన్ కరాటేకు చెందిన మహేశ్వర్‌లు పాల్గొన్నారు. ఈ పోటీలకు ఎల్లాపూర్ గ్రామానికి చెందిన విధ్యార్థులు 8సంత్సరాల విభాగంలో ఆర్.రన్వి, వి.రోహన్‌లు సిల్వర్ మెడల్ సాధించారు. టి.రషిత గోల్డ్ మెడల్ సాధించారు. 11సంవత్సరాల విభాగంలో ఎన్.ప్రజ్ఞ శ్రీ, డి.హరీష్, ఎండి.సర్ఫేస్, ఎంఎ స్సార్, గోల్డ్ మెడల్ వి.సాయి హర్షిని బ్రాంజ్ మెడల్, టి.మహేంధర్ రెడ్డి, సిల్వర్ మెడల్ సాధించారు, ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ కాయ్ గ్రాండ్ మాస్టర్ నాయిని సదానందం, హసన్‌పర్తి సిఐ నరేంధర్, ఎస్సై భరత్, కరాటే మాస్టర్ దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అనుమాన స్పదలో మహిళా పోలీస్ కానిస్టేబుల్ మృతి

వరంగల్ క్రైం ప్రభాతవార్త 05:

మమబూబాద్ పోలీస్ స్టేసన్‌లో రైటర్‌గా విధులు నిర్వహిస్తున్న మౌనిక ఆదివారం తన స్వగ్రుహంలో ఆత్మహత్య చేసుకుని మృతి చెందిన ఘటన ఉమ్మడి జిల్లాలో పోలీస్ శాఖలో కలకలం సృష్ఠించింది. నగరంలోని మట్టెవాడ పోలీస్ స్టేషన్ పరిధిలోని వేణురావు కాలనీ తన ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడడంపై పలు అనుమానాలు ఉన్నాయని కుటుంబ సభ్యులు పోలీసులకు పిర్యాదు చేశారు. తన కూతురు ఆత్మ హత్య చేసుకునేంత పిరికిది కాదని తన చావుకు కారణమైన తన భర్గ శ్రీధర్ ఓ ఫైనాన్సర్ అని మౌనిక చావు వెనక ఏదో బలమైన కారణం ఉందని పోలీసులు విచారణ జరిపి నిందుతునపై కఠిన చర్యలు తీపుకోవాలని డిమాండ్ చేశారు. కేసు నమోదు చేసిన మట్టెవాడ పోలీసులు దర్యాప్తు చేస్తున్నామని విచారణ అనంతరం శాఖపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.




## స్వయం ఉపాధితో యువత ముందుకు సాగాలి

### రెస్టారెంట్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే, స్థానిక కార్పొరేటర్



ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:

గ్రేటర్ వరంగల్ మహానగరం 28వ డివిజన్ పరిధిలోని జీపీఎస్ మేయిర్ రోడ్డు వద్ద శ్రీవెంకటేశ్వర టిఫిన్ సెంటర్ 40 సంవత్సరాల అనుభవంతో వారి నిర్వాహణలో ఆదివారం నూతన ఫాస్ట్ ఫుడ్ వైజ్ రెస్టారెంట్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ స్థానిక కార్పొరేటర్ గండె కల్పన నవీన్ విచ్చేసి రిబ్బన్ కట్ చేసి నూతన వ్యాపారాన్ని ప్రారంభించారు. అనంతరం రెస్టారెంట్ యజమాని సంతోష్‌గౌడ్ వారికి సాదరంగా ఆహ్వానం పలికి పూల మొక్కలను బహూకరించి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత ప్రభుత్వ ఉద్యోగులకు ప్రాధాన్యత ఇస్తునే స్వయం ఉపాధి మీద కూడా దృష్టి సారించి స్వయం శక్తితో ఎదిగి తల్లిదండ్రులకు భారం కాకుండా వారికి తోడుగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బాలిన సురేష్, చింతాకుల అనిల్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతాకుల సునీల్, నీలం రాజ్‌కిషోర్, మాజీ కార్పొరేటర్లు, ట్రాఫిక్ సిఐ జి.బాబులాల్, తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్ సమస్యల పరిష్కారం దిశగా కార్పొరేటర్

### గడపగడపకు మీ కార్పొరేటర్ గండె కల్పన నవీన్



ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:

వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆదేశాల మేరకు 28వ డివిజన్ కార్పొరేటర్ గండె కల్పన నవీన్ డివిజన్ సమస్యల పరిష్కారమే ద్యేయంగా గడపగడపకు మీ కార్పొరేటర్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం కార్యక్రమంలో డివిజన్‌లోని కాలనీలలో ప్రతి కుటుంబాన్ని పలకరిస్తూ వారి సమస్యలను తెలుసుకుంటూ సమస్యలను పరిష్కరించే దిశగా ముందుకు సాగుతున్నారు. ముఖ్యంగా ప్రతి పేదవాడి ఇంటికి రేషన్ కార్డు కలిగి ఉండాలని, ప్రభుత్వ పథకాలు, అర్హులైన ప్రతి ఒక్కరికి ఆధార్‌కార్డు, ఓటర్‌ఐడి, పింఛన్లు, మంచినీటి సరఫరా, స్ట్రీట్ లైట్లు, ముఖ్యంగా డ్రైనేజి సమస్య చాలా రోజులుగా ఉందని ఇలా అనేక సమస్యలను స్వయంగా కార్పొరేటర్ అడిగి తెలుసుకోవడమే కాకుండా బల్దియా అధికారులతో మాట్లాడి సమస్యలను త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భారతీయ రాష్ట్ర సమితి 28వ డివిజన్ నాయకులు కొలిపాక శ్రీనాథ్, మర్రి రవీందర్, బోయిని రవి, శంకర్‌సింగ్,ద కూకడుపు దయాసాగర్, నరసింహారెడ్డి, సిద్దిరాములు, వల్లబోజు శ్రీనాథ్, శ్రీపతి, శ్రీహరి, మల్లెబోయిన సత్యనారాయణ, ఎం.సంతోష్, కనకాచారి, నిమిత ప్రభాకర్, ప్రశాంత్, మహిళా కార్యకర్తలు బయ్య రమ్య, వరకోటి శిల్ప, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున గడపగడపకు కార్పొరేటర్ అనే కార్యక్రమాన్ని స్వాగతించారు. ఈ కార్యక్రమం ప్రతి శనివారం ఆదివారం ఉదయం ఏడు గంటల నుంచి 11 గంటల వరకు ఉంటుందని డివిజన్ కార్పొరేటర్ గండక కల్పన నవీన్ తెలిపారు.

# మహాపూర్ణాహుతి కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే

**చిల్పూర్, మార్చి5 ప్రభాతవార్త :** చిల్పూర్ గుట్ట శ్రీ బుగులు వేంకటేశ్వరస్వామి దేవాలయంలో నిర్వహించబడుతున్న స్వామివారి బ్రహ్మోత్సవాలు-2023 కార్యక్రమంలో భాగంగా ఆలయ ధర్మకర్తల చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు ఆధ్వర్యంలో నిర్వహించబడిన మహా పూర్ణాహుతి కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య ముఖ్య అతిథిగా హాజరై అర్చకులు, వేదపండితుల వేదమంత్రోచ్చారణల మధ్య పంచకవ్యోపాసనతో చేసిన యజ్ఞంలో పాల్గొని ప్రత్యేకపూజలు చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రెండవ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన శ్రీబుగులు వేంకటేశ్వరస్వామి దేవాలయంలో ఆలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు ఆధ్వర్యంలో స్వామివారి బ్రహ్మోత్సవాలు గతనెల 26నుంచి ఆదివారం వరకు జరుపుకున్నామని, స్వామివారి బ్రహ్మోత్సవాలలో భాగంగానే ఈరోజు పూర్ణాహుతి కార్యక్రమాన్ని ఆలయ అర్చకులు వేదపండితుల వేద



మంత్రోచ్చారణల మధ్య భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా జరుపుకోవడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ముఖ్యనాయకులు, పార్టీ ప్రతినిధులు, ఆలయ అర్చకులు, వేదపంఇతులు, భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా తిరుమలనాథుని కళ్యాణం

**- అంగరంగ వైభవంగా మహోత్సవం**

**స్టేషన్‌ఘన్‌పూర్, మార్చి5 ప్రభాతవార్త :** డివిజన్‌కేంద్రంలోని శ్రీ తిరుమలనాథస్వామి ఆలయంలో గతనెల 26నుంచి ఈనెల 8వరకు నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం తిరుమలనాథుని కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయాభివృద్ధి కమిటీ చైర్మన్ కలకోట రంగాచార్యులు ఆధ్వర్యంలో అర్చకులు కలకోట రామానుజ చార్యులు, శేషాచార్యులు, రాము వేదమంత్రాల నడుమ సంప్రోక్షణ కార్యక్రమం నిర్వహించి



స్వామివారి కళ్యాణం కమనీయంగా జరిపారు. ఈ కల్యాణ మహోత్సవంలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొనగా ఏసీపీ రఘుచందర్ జ్యోతి దంపతులు స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించడం జరిగింది. అదేవిధంగా యాగశాల నిర్మాణ దాత ప్రముఖ వ్యాపారవేత్త గన్ను శ్రీనివాస్, సునీత దంపతులు స్వామివారికి తలంబ్రాలు సమర్పించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఉత్సవంలో ఎస్ఐ శ్రావణ్‌కుమార్, ఎంపీటీసీ గన్ను నర్సింహులు, వార్డుసభ్యులు కుంభం నరేందర్, వాసవిక్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ రామకృష్ణ, కమిటీ సభ్యులు మహంకాళి రవీందర్, సరాబు ఆంజనేయులు, యాద శ్రీనివాస్, పాలకుర్తి సోమశేఖర్, గన్ను నిఖిత, రీతిక పాల్గొన్నారు.

# నవాబుపేట పాఠశాలలో పూర్వవిద్యార్థుల సమ్మేళనం



**లింగాలఘణపురం, మార్చి5 ప్రభాతవార్త :** మండలంలోని నవాబుపేట గ్రామంలో జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఉపాధ్యాయులతో ఘనంగా జరుపుకున్నారు. 1997-98బ్యాచ్‌కు చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థులు ఈ ఆత్మీయ సమ్మేళనంను ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు మోతె పాపిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు ఈ పాఠశాలలో చదివి 25ఏళ్లు అవుతున్నా గత స్మృతులను గుర్తుంచుకుని పాఠశాలలో సమ్మేళనం నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా వివిధ వృత్తులలో ప్రభుత్వ, ప్రైవేటు, ఉద్యోగాలలో స్థిరపడిన పూర్వ విద్యార్థులు తమ గతస్మృతులను గుర్తుచేసుకున్నారు. కార్యక్రమంలో తాము చదువుకున్న పాఠశాలకు విరాళంగా ఒక మైక్‌సెట్‌ను ఒక డ్రంసెట్‌ను, ఒక టీవీని అందచేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాల్‌రెడ్డి, భవనాచారి, బాలయ్య, అంజయ్య, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# సీపీఐ ప్రజాపోరుయాత్రను విజయవంతం చేయండి

**రఘునాథపల్లి, మార్చి5 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రానికి, పార్లమెంట్‌లో ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం 2014చేసి తొమ్మిదేళ్లు అయినా హామీల అమలును కేంద్ర ం తుంగలో తొక్కిందని, కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చిన హామీలను అమలుకై ఈనెల 24న బయ్యారం నుంచి హన్మకొండ వరకు సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టబోయే ప్రజాపోరుయాత్రను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సిహెచ్.రాజారెడ్డి పిలుపు



నిచ్చారు. ఆదివారం మండలకేంద్రంలోని సీపీఐ పార్టీ కార్యాలయంలో చాడా ఎల్లయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా సీపీఐ జనగామ జిల్లా కార్యదర్శి సిహెచ్. రాజారెడ్డి పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆదిసాయన్న, కావటి యాదగిరి, మడికంటి సోమయ్య, ముప్పిడి ఎల్లయ్య, చాడ ఎల్లయ్య, గందె వెంకన్న, చిట్యాల ఉప్పలయ్య, తుడి శ్రీను, జేరిపోతుల దేవస్వామి, సురుగు రమేష్, బాల్నె ఉదయ్ పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి పలువురి పరామర్శ

**పాలకుర్తి, మార్చి5 ప్రభాతవార్త :** మండలంలో బిక్యానాయక్ పెద్దతండా (మల్లంపల్లి) గ్రామంలో మాజీ జడ్పీటీసీ గుగులోతు పార్వతి భర్త మల్లంపల్లి గ్రామసర్పంచ్ దేవానాయక్ మృతిచెందడంతో ఆదివార జరిగిన దశదిన కర్మకు పలువురు హాజరై ఆయన చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ నల్లానాగిరెడ్డి, మండలపార్టీ అధ్యక్షుడు నవీన్, ఘన్‌పూర్ తహసీల్దార్ పూల్‌సింగ్, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండి.మదార్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు వి.యాకాంతరావు, జరుపుల మోజీ బాలునాయక్, గిరగాని హేమలత, కుమారస్వామి, వాలునాయక్, ఎంపీటీసీ వసంత, మాజీ సర్పంచ్ ధనలక్ష్మీ శ్రీపాల్‌రెడ్డి,



మల్లునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## జనగామ వార్త



# అంగరంగ వైభవంగా సాగిన క్రీస్తుజ్యోతి రజతోత్సవ కృతజ్ఞత దివ్యబలిపూజ

**జనగామ టౌన్, మార్చి5 ప్రభాతవార్త :**



జనగామ జిల్లా యశ్వంతాపూర్‌లోని క్రీస్తుజ్యోతి ఇంజనీరింగ్ కళాశాలలో ఆదివారం కృతజ్ఞత దివ్య బలిపూజను వరంగల్ మేత్రాణులైన మహాఘన డా.ఉడుముల బాల సమర్పించారు. దివ్యకాంతులతో, మధుర గానాలతో సాగిన దైవార్చన బలిలో ఆయన ప్రసంగిస్తూ సాంకేతిక పరిజ్ఞానం అందరికి అందాలన్న నాందితో ప్రారంభమై ఆదిశగా ప్రయాణిస్తూ 25సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న క్రీస్తుజ్యోతి కళాశాలను అభినందిస్తున్నట్లు తెలిపారు. రాబోయే కాలంలో విద్యార్థులను నేటి ఆధునికతకు తగినట్లుగా సిద్ధపడాలని సూచించారు. ఈ దివ్యబలిపూజలో ఆయన తమ మేత్రాసనంకు ఈ కళాశాల రజతోత్సవం మైలురాయి దాటేలోపల మరొక అధ్యాయానికి పునాది ఫాదర్ కొలంబో కాలేజ్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ పడిందని, తద్వారా అందరం సంతోషంగా ఉన్నామని తెలిపారు. ఈవిషయమై బిషప్, ఫాదర్స్ సిస్టర్స్ అందరు దేవునికి ఫాదర్ కొలంబోకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కళాశాల డైరెక్టర్ ఫాదర్ టి.ఆగస్టిన్‌రెడ్డి దేవునికి, బిషప్‌కు, కళాశాల ఫౌండరన ఫాదర్ కొలంబోకు, ఫాదర్స్‌కు, సిస్టర్స్‌కు అందరికి కృతజ్ఞతలు తెలియచేశారు. గతంలో పనిచేసిన డైరెక్టర్లు, కాలేజీ గవర్నింగ్ బాడీ మెంబర్స్, ప్రిన్సిపాల్, ఉమ్మడి వరంగల్, కరీంనగర్‌జిల్లాలోని ఫాదర్స్, సిస్టర్స్, యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు, జనగామ పరిసర ప్రాంతాల గ్రామ ప్రజలు విచ్చేసి వారి ప్రార్థన సమయాన్ని అందించి ఆనందించారు.

# పురోహిత రత్న అవార్డులు అందుకున్న రాకేష్‌శర్మ,సాయిప్రసాద్‌శర్మ

**రఘునాథపల్లి, మార్చి5 ప్రభాతవార్త :** సర్ సీవిరామన్ అకాడమి సేవాసంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉగాది పురస్కారాల మహోత్సవంలో భాగంగా సువర్ణ కంకణ దారణ సంబరాలలో రఘునాథపల్లి మండలంలోని కంచ నపల్లి గ్రామ పురోహితుడు బత్తోజు రాకేష్‌శర్మ, ఖిలాషాపురం గ్రామానికిచెందిన పురోహితుడు పాగాల మఠంసాయి శివప్రసాద్ శర్మలు స్వర్ణ కంక ణం, పురోహిత రత్న అవార్డులు



అందుకున్నారు. ఆదివారం హైదరా బాద్‌లోని హరిహర కళాభవన్‌లో నిర్వహించిన వీరశైవ పురోహిరత్న అవార్డుల పంపిణీ కార్యక్రమం సినీనటుడు సుమన్ చేతుల మీదుగా వీరు అవార్డులు అందుకున్నారు. ఈసందర్భంగా వారికి పలువురు అభినందనలు తెలిపారు.

# నేడు ఆర్ట్స్ కళాశాలలో అవగాహన కార్యక్రమం

**ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 5 ప్రభాతవార్త :** హన్మకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో సోమవారం ఉదయం 11గంటలకు రూమ్‌నెంబర్ 74లో లక్ష్యాల నిర్దేశం విద్యార్థుల బాధ్యత అనే అంశంపై ఒకరోజు అవగాహన సదస్సు విద్యార్థులకు (ఐ క్యూ ఏసీ) ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందని కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య బన్న ఐలయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# డా.బీఆర్.అంబేద్కర్ నేషనల్ అవార్డుకు ఎంపికైన మబ్బు పరుశరాం

**లింగాలఘణపురం, మార్చి5 ప్రభాతవార్త :**
లింగాలఘణపురం మండలం కళ్లెం గ్రామానికిచెందిన మబ్బుపరశురాంకు అరుదైన గౌరవం లభించింది. డాక్టర్ బీఆర్ .అంబేద్కర్ నేషనల్ అవార్డు 2023 సంవత్సరానికి గాను లెక్చరర్ మబ్బుపరశురాం ఎంపికైనట్లు జాతీయ అవార్డు కమిటీ వారు ప్రకటించారు. అవార్డు సెలక్షన్ కమిటీ నేషనల్ చైర్మన్ బీఎస్ఎ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ అవార్డు ఆహ్వాన పత్రాన్ని హైదరాబాద్‌లోని బహుజన సాహిత్య అకాడమి జాతీయ కార్యాలయంలో అందచేశారు. అనంతరం పరుశరాం మాట్లాడుతూ అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ముందుకు తీసుకపోతున్నందుకుగాను తనను ఈ అవార్డుకు ఎంపిక చేసినందుకు జాతీయ అవార్డు కమిటీ వారికి, జాతీయ అధ్యక్షులు నల్లారాధకృష్ణకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో బీఎస్ఎ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎంఎం.గౌతమ్, రాష్ట్ర కోఆర్డినేటర్ హనుమాన్ విష్ణు, మొర్రి రవి కుమార్ పాల్గొని అభినందనలు తెలిపారు.




# శ్రీసోమేశ్వర ఆటోయూనియన్ నూతన కమిటీ ఎన్నిక



**పాలకుర్తి, మార్చి5 ప్రభాతవార్త :**
శ్రీసోమేశ్వర ఆటోయూనియన్ నూతన కమిటీని ఆదివారం ఎన్నుకోవడం జరిగింది. పాలకుర్తి జనగామ రూట్‌లో నడుస్తున్నటువంటి ఆటోల సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారని సంఘం నాయకులు తెలిపారు. సంఘం అధ్యక్షుడుగా రాగుల భిక్షపతి, ఉపాధ్యక్షుడుగా బక్కనగేష్, కోశాధికారిగా పులిభాస్కర్, కార్యదర్శిగా పసులాది అశోక్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని సంఘం నాయకులు తెలిపారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**నల్లబెల్లి, మార్చి 5, ప్రభాతవార్త**
వేసవిలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల గ్రామస్తులు అప్రమత్తంగా ఉండి వైద్యులు సలహాలను సూచనలను ఎప్పటికప్పుడు పాటించాలనని హన్మకొండ పట్టణానికి చెందిన జనతా ఆసుపత్రి వైద్యులు గోనె వంశీకృష్ణ, శరణ్య పేర్కొన్నారు. మండలంలోని నాగరాజుపల్లి గ్రామంలో ఆదివారం స్థానిక సర్పంచ్ గోనె శ్రీదేవి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. సుమారు 200 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ వేసవిలో సాధ్యమైనంత వరకు సూర్యుడు ఉదయించక ముందే బయటికి పనుల కోసం వెళ్లి రావాలని అదేవిధంగా సాయంత్రం వేళ సూర్యుడు అస్తమించిన అనంతరం పనుల కోసం బయటికి వెళ్లిరావాలని వారు సూచించారు. వేసవిలో రోజు రోజుకు ఎండ తీవ్రత పెరుగుతుండటంతో ఎక్కువ నీటిని సేవించి శీతల పానియాలను ఎక్కువ తీసుకోవాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో బయటికి వెళ్లాల్సి వస్తే గొడుగుతో పాటు తలపాగ ఉపయోగించి మంచినీళ్ల బాటిల్‌ను వెంట తీసుకెళ్లాలని వారు సూచించారు. వడదెబ్బ తదితర రుగ్మతలు ఎదురైనట్లయితే వెంటనే వైద్యులను సంప్రదించి తగు వైద్యాన్ని చేయించుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యశాల సిబ్బంది సుమ, శ్రావణ్, వినయ్, ఉమేష్, శ్రీధర్, స్థానిక యువజన సంఘాల బాధ్యులు రాజు, మహేందర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం వైద్యులను గ్రామస్తులు అభినందించారు.



# ఇండ్ల స్థలాలు సాధించేందుకు పోరాటాలే శరణ్యం



**చెన్నారావుపేట, మార్చి 5, ప్రభాతవార్త**
ప్రభుత్వ మిగులు భూములను సాధించుకునేందుకు పోరాటాలే శరణ్యమని వ్యవసాయ కార్మిక సంఘం మండల ప్రధాన కార్యదర్శి మొగులోజు శారధ అన్నారు. మండలంలోని లింగగిరి గ్రామంలో వ్యవసాయ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో ఇటీవలే గుడిసెలు వేశారు. గుడిసెవాసుల సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఉన్నటువంటి ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురవుతున్నాయన్నారు. వీటిని కాపాడాల్సిన రెవిన్యూ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. ఎంతో మంది నిరుపేదలకు కనీస ఇండ్ల స్థలాలు లేవన్నారు ప్రభుత్వం ఇలాంటి పేదలందరికి తక్షణమే ఇండ్ల స్థలాలు కేటాయించాలన్నారు. ఇందులో భాగంగా దశల వారి పోరాటాలు చేపట్టాల్సిన సమయం వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం మండల అధ్యక్షుడు పసునూటి స్వామి, పోగుల అశోక్, మంజుల, కొయ్యడి జ్యోతి, బర్ల అలువేలు, రాధ, కౌసల్య, కొము రమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరు మఠం గణేష్ శాస్త్రికి వీరశైవ వైదిక పురోహిత రత్న

**చెన్నారావుపేట, మార్చి 5, ప్రభాతవార్త**
మణుగూరు మఠం గణేష్ శాస్త్రీ వీరశైవ వైదిక పురోహిత ర్నత అవార్డును సినీ నటుడు తల్వార్ సుమన్, సాయికిరణ్ సీరియల్ నటుడు, సర్‌సీవి రామన్ అకాడమి సాంస్కృతిక సేవా సంస్థ రుద్రాక్ష వైభవం ఆధ్వర్యంలో అందుకున్నారు. గ్రామాలలో వ్రతాలు, నోములు, గృహప్రవేశ కల్యాణాలు వార్షికోత్సవములు, ప్రతిష్టలు, జోతిష్య శాస్త్రము, ఇత్యాధి శుభాకార్యములో వారి వారి గ్రామాలలో విజయవంతం భక్తులను సంతోష పరిచే విధంగా చేస్తున్నందున వీరికి ఎంపిక చేసుకొని సర్‌సివి రామన్ అకాడమీ సాంస్కృతిక సేవా సంస్థ రుద్రాక్ష వైభవం హైదరాబాద్ నందు అనే బిరుదుతో పాటు వారికి సువర్ణ కంకణ ధారణతో సత్కరించారు.



పాలకుర్తి వార్త

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**కొడకండ్ల, మార్చి5 ప్రభాతవార్త :**
మండలకేంద్రంలోని జడ్పీ పాఠశాలలో 1982-83బ్యాచ్‌కు చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనంను ఆదివారం నిర్వహించారు. నలబై ఏళ్ల తరువాత కలిసిన వారంత ఉల్లాసంగా గడిపి సందడి చేశారు. ఈసందర్భంగా జరిగిన సమ్మేళనం కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కుటుంబ సమేతంగా హాజరై గురువులను సన్మానించారు. అనంతరం ఆటల పోటీలు నిర్వహించి ఆయా పోటీల్లో గెలిచిన వారికి బహుమతులను అందచేశారు.

## యువత వ్యాపార రంగంలో రాణించాలి

**కొడకండ్ల, మార్చి5 ప్రభాతవార్త :**
మండలకేంద్రంలోని కూరగాయల మార్కెట్ ఎదురుగా పసునూరి శ్రీధర్ ఏర్పాటు చేసిన విమార్ట్ వెంకటేశ్వర సూపర్‌మార్కెట్‌ను రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదివారం పరిశీలించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ యువత వ్యాపార రంగంలో రాణిస్తూ ఆర్థికాభివృద్ధి సాధించాలన్నారు. యువత వ్యాపార రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా సరసమైన ధరలతో వినియోగదారులను ఆకర్షించే విధంగా ప్రణాళికలు రూపొందించుకోవాలని, ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు.

## ఘనంగా ముసిపట్ల విజయ్ జన్మదినవేడుకలు



**రఘునాథపల్లి, మార్చి5 ప్రభాతవార్త :**
మండలబీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ముసిపట్ల విజయ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు వారాల రమేష్ అధ్యక్షతన ముసిపట్ల విజయ్, సోషల్‌మీడియా ఇన్‌చార్జి తిప్పారపు రమ్యజన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యమ్రంలో జడ్పీటీసీ బొల్లం అజయ్, మండల కోశాధికారి శివరాత్రి రాజు, నియోజకవర్గ అధికారప్రతినిధి మడ్లపల్లి సునీత, మహిళ అధ్యక్షురాలు తిప్పారపు మమత, సేనాద్రి, ముసిపట్ల అరుణ్ పాల్గొన్నారు.

# కార్పోరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

## అదానీ, అంబానీ ఆస్తులను జాతీయం చేయాలి




భూపాలపల్లి, మార్చి05, ప్రభాతవార్త

ఎంతో కాలంగా పోరాటాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లుగా మార్చి కార్మిక ద్రోహిగా మోడి నిలిచారని ఏఐటియుసి రాష్ట్ర అద్యక్షుడు ఎండి యూసఫ్, గౌరవ అద్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, జాతీయ నాయకులు బోస్ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఆదివారం మంజూర్‌నగర్‌లోని సింగరేణి కమ్యూనిటి హాల్‌లో సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం రాష్ట్ర రెండవ మహాసభలు సీపీఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ అద్యక్షతన జరిగాయి. ఈ సందర్భంగా ఏఐటియుసి సీనియర్ నాయకులు మిర్యాల రంగయ్య అరుణ పతాకంను ఎగురవేసిన అనంతరం అమరవీరుల స్తూపం వద్ద పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశంలోని కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న మోడిని గద్దె దించేంత వరకు కార్మికులంతా ఐక్య పోరాటాలకు సిద్దంగా ఉండాలన్నారు. మోడీ ప్రభుత్వం అదానీ, అంబానీ వంటి కార్పోరేట్ సంస్థలతో చేతులు కలిపి దేశంలోని ప్రభుత్వ రంగ ఆస్తులను కారు చౌకగా అప్పగించుటకు రంగం సిద్దం చేస్తుందని ఆరోపించారు. కాంట్రాక్ట్ కార్మికులకు హైపవర్ కమిటి వేతనాలు చెల్లించాలని, కార్మికులు సాధించుకున్న కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లుగా మార్చిందని ఆరోపించారు. కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేస్తామని 2014లో ప్రకటించిన తెలంగాణ రాష్ట్ర సీఎం ఇంత వరకు అమలు చేయలేదని ప్రశ్నించారు. కార్మికుల హక్కుల పోరాటాలు, ఉద్యమాల ద్వారానే ఏఐటియుసి సాధించటం జరిగిందని, భవిష్యత్‌లో హక్కుల సాధన కోసం చేపట్టే కార్యక్రమాలకు కార్మికులు సిద్దంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచీ కార్యదర్శి మోటపలుకుల రమేష్, నాయకులు కోమురయ్య, కిష్టపర్, వీరభద్రయ్య, బాజీసైదా, ప్రకాష్, ఉష్క సమ్మయ్య, రాంగోపాల్, కనకతార, బుర్ర వీరేశం, సత్యనారాయణ, మల్లిఖార్జున్, క్యాతరాజు సతీష్, వెంకటలక్ష్మి, సతీష్, నాగయ్య, జగ్గయ్య, శ్రీనివస్, విజేందర్, రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

# హరీష్‌రెడ్డిని అభినందిస్తున్న నాయకులు



భూపాలపల్లి, మార్చి05, ప్రభాతవార్త

తెలంగాణ జాగృతి జయశంకర్ భూపాలపల్లి జిల్లా అద్యక్షులుగా రెండవ సారి నియామకం అయిన మాడ హరీష్‌రెడ్డిని ఆదివారం పలువురు నాయకులు, కార్యకర్తలు అభినందించారు. పట్టణంలో ఆదివారం ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో మాడ హరీష్‌రెడ్డిని నాయకులు వెన్నంపల్లి మహేష్, చీకటి గణేష్, పెరటి అభిలాష్‌రెడ్డి, సందీప్‌గౌడ్, బద్దెల వంవీ, మేకల ప్రశాంత్, గణేష్, రాజుకుమార్, వినయ్, పవన్‌వర్మ, నరేష్, కళ్యాన్, సాకేత్‌రెడ్డి, భరత్‌రెడ్డి, సాయికుమార్, నగేష్, ఆదిత్య, శ్రీరాం తదితరులు పుష్పగుచ్చం అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మాడ హరీష్‌రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో రెండవ సారి తెలంగాణ జాగృతి జిల్లా అద్యక్షులుగా నియమించినందున సక్రమంగా తన భాద్యతలు నిర్వర్తిస్తామని వెల్లడించారు. అదే విధంగా తన నియామకంకు సహకరించిన జాగృతి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవీనాచారి, రాష్ట్ర ఉపాద్యక్షుడు దాస్యం విజయ్‌భాస్కర్, రాజీవ్‌సాగర్, కోరబోయిన విజయ్‌కుమార్, మంచాల వరలక్ష్మి, పసుల చరణ్, అనంతుల ప్రశాంత్, మునికుంట్ల ఐలేష్‌కుమార్‌లకు టీజేఎస్‌ఎఫ్ జిల్లా అద్యక్షుడుగా రెండవ సారి నియమించబడిన మాడ హరీష్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# అనాథలకు దుప్పట్లు పంపిణీ



భూపాలపల్లి, మార్చి05, ప్రభాతవార్త

జీఎంఆర్‌ఎం ట్రస్ట్ జనరల్ సెక్రటరీ గండ్ర గౌతమ్‌రెడ్డి జన్మదినంను పురస్కరించుకొని జయశంకర్ భూపాలపల్లి పట్టణంలో ఆదివారం అమృత వర్షిణి అనాధ ఆశ్రమంలోని వృద్దులకు దుప్పట్లు పంపిణీ చేశారు. జీఎంఆర్‌ఎం ట్రస్ట్ జనరల్ సెక్రటరి గండ్ర గౌతమ్‌రెడ్డి జన్మదినం సందర్భంగా పట్టణంలోని వృద్దులకు దుప్పట్లు, పండ్లు పంపిణీ చేసారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఉచిత కోచింగ్ తరగతులతో పాటు, ఉచిత డ్రైవింగ్‌లో శిక్షణ, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాల కల్పన, 100 పడకల ఆసుపత్రిలో రోగులు, వారి కుటుంబ సభ్యులకు ఉచితంగా రోజు భోజన సౌకర్యం కల్పించటం జరుగుతుందని నాయకులు కట్ల పూర్ణచందర్ అన్నారు. భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి, బిఆర్ఎస్ జిల్లా అద్యక్షురాలు గండ్ర జ్యోతి ఆకాంక్షల మేరకు జీఎంఆర్ఎం ట్రస్టును ముందుకు తీసుకుపోతున్న ఘనత గండ్ర గౌతమ్‌రెడ్డికి దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పూసల యుగేంద్రాచారి, దూడ సుధాకర్, జోరు రాజుకుమార్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.



## తలంబ్రాలకు పూజ కార్యక్రమాలు

భూపాలపల్లి, మార్చి05, ప్రభాతవార్త



శ్రీసీతారాములు కళ్యాణం కోసం కోటి గోటి తలంబ్రాలను సిద్దం చేసిన తలంబ్రాలకు ఆదివారం భూపాలపల్లి పట్టణంలోని శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. చెల్పూర్‌కు చెందిన శ్రీ భక్త రామదాసు భక్త మండలి ఆద్వర్యంలో భద్రాద్రి శ్రీ సీతారాముల కళ్యాణం కోసం కోటి గోటి తలంబ్రలను సిద్దం చేయటం జరిగింది. ఇందులో భాగంగా భూపాలపల్లి పట్టణంలోని చింతల భారతమ్మ , నగేష్, సుంకరి శ్రీనివాస్ ఆద్వర్యంలో గోటి తలంబ్రాలను సిద్దం చేయగా హనుమాన్ దేవాలయంలో పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో శ్రీ భక్త రామదాసు భక్త మండలి నిర్వాహకులు రాందాసు తిరుపతి, క్యాతం నరేష్, అంకిరెడ్డి రవి తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు నిత్యాన్నదాన ట్రస్ట్ ఏర్పాటు

### -ట్రస్ట్ ఛైర్మన్‌గా బండి సంజీవ్

కాళేశ్వరం(కాటారం), మార్చి 5, ప్రభాతవార్త



మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలో మున్నూరు కాపు సత్ర భవనం ఏర్పాటు కోసం కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి మున్నూరు కాపు నిత్యాన్నదాన ట్రస్ట్‌ను ఏర్పాటు చేసినట్లు ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు. ఈసందర్భంగా ట్రస్ట్ సభ్యులు మొదటి సమావేశం కాళేశ్వరంలో ఏర్పాటు చేసుకున్నట్లు తెలిపారు. మే, జూన్ నెలలో 5000మందితో భూమి పూజ కార్యక్రమం చేసేందుకు ట్రస్ట్ సభ్యులు తీర్మాణం చేసుకున్నట్లు వెల్లడించారు. 2023సంవత్సరంలోనే సత్ర భవనాన్ని కూడా పూర్తి చేయాలని ట్రస్ట్ సభ్యులు నిర్ణయం చేసుకున్నట్లు తెలిపారు. ఈసమావేశంలో ఛైర్మన్ బండి సంజీవ్, వైస్ ఛైర్మన్ చింతపండు మహేందర్ పటేల్, కోశాధికారి ముకుంద అనిల్ పటేల్, ట్రస్ట్ బోర్డు సభ్యులు తొగరి సురేష్, చిట్టెంపల్లి అనిల్ కుమార్, సాగర్ల రాజు, తొగరి రాజ్ కుమార్, తోట కోటేశ్వర్, బొల్లం రాజశేఖర్, బండ శ్రీకాంత్, కావేరి రామకృష్ణ, బొల్లం సురేష్, అడుప సంతోష్, చిగురు సంతోష్, తోట రాజు, దబ్బెట మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి వివాహిత ఆత్మహత్య

మహముత్తారం, మార్చి 5, ప్రభాతవార్త

పురుగుల మందు తాగి వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆదివారం మహముత్తారం మండలంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెలితే..గుంజ సరోజన-వెంకటయ్య అను భార్యభర్తలు బోర్లగూడెం గ్రామంలో నివసిస్తున్నారు. కాగా వీరికి ఆర్థిక పరిస్థితులు అనుకూలించకపోవడంతో భర్త వెంకటయ్య మద్యానికి బానిసై కుటుంబ పోషణ పట్టించుకోవడం లేదని భార్య సరోజన భర్త వెంకటయ్యను అనేకమార్లు మందలిస్తుంది. అయినను కూడా భర్త వెంటకయ్య ప్రవర్తనలో మార్పు రాకపోవడంతో చేసేది ఏమీ లేక సరోజన మనస్థాపం చెంది పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. మృతురాలి కుమారుడు గుంజ మహేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ దాసరి సుధాకర్ తెలిపారు.

# హోళీ పండుగ అంటే అందరికీ ఆనందమే





కామేపల్లి, మార్చి 5 ప్రభాతవార్త:

హోలీ పర్వదినం ప్రతి సంవత్సరం పాల్గుణ పౌర్ణమి రోజున జరుపుకుంటారు. చతుర్ధశి నాడు కాముని దహనం జరిపి మరుసటి రోజు పాల్గుణ పౌర్ణమి రోజు హోలీ పండుగను జరుపుకుంటారు. దేశంలోనే కాకుండా ఇతర దేశాల్లో కూడా వైభవంగా జరుపుకుంటారు. పాల్గుణ మాసంలో వచ్చే పండుగ కాబట్టి పూర్వం ఈ పండుగను వసంతోత్సవం పేరిట జరుపుకున్నారు. దేశంలో అత్యంత వేడుకగా జరుపుకునే పండుగల్లో ఇది ఒకటి. హోలీ అంటే అగ్ని లేదా అగ్నితో పునీతమైనదని అర్ధం. పురాణాలు ఏం చెబుతున్నాయి...? హిరణ్య కశ్యపుని సోదరి హోలిక ప్రహ్లాదుని చంపబోయి తాను దహనమౌతుంది. ఆ రాక్షసి చనిపోయిన రోజును పురస్కరించుకుని హోలీ పండుగను నిర్వహిస్తారని కొందరంటారు. ఇంకొందరు పాల్గుణ పౌర్ణమి నాడు కాముని పున్నమి పేరిట సంబురాలు జరుపుకుంటారు. సతీవియోగంతో విరాగిలో మారిన పరమేశ్వరుడికి హిమవంతుని కుమార్తెగా జన్మించిన పార్వతితో వివాహం జరిపించాలని దేవతలు నిర్ణయించారు. దీంతో పార్వతీదేవిపై పరమశివుడి దృష్టి నిలిచేలా చేయమని మన్మథుని సాయం తీసుకున్నారు. మన్మథుడు శివుడిపైకి పూల బాణాన్ని ప్రయోగించి తపోభంగం కలిగించాడు. తపో భంగంతో తీవ్ర ఆగ్రహావేశాలకు లోనైన శివుడు మూడో కన్ను తెరిచి మన్మథున్ని భస్మం చేస్తాడు. అలా కోరికలు దహింపచేసిన రోజు కావడం వల్ల ఆ రోజు కామదహనం పేరుతో మన్మథుడి బొమ్మను గడ్డితో చేసి తగులబెడతారు.

శాస్త్రీయ కారణాల వల్ల ఏం తెలుస్తోంది...? శాస్త్రీయ కారణాల గురించి చెప్పుకుంటే వసంత కాలంలో వాతావరణం చలి నుంచి వెడికి మారుతుంది. దీని వల్ల వైరల్ జ్వరం, జలుబు లాంటి వ్యాధులు ప్రబలుతాయి. కాబట్టి కొన్ని ఔషద మొక్కల నుంచి తయారు చేసిన సహజమైన రంగులు కలిపిన నీటిని చల్లుకోవడం వల్ల ఈ వ్యాధుల వ్యాప్తి తగ్గుతఉందనేది ఒక వాదన. కుంకుమ, పసుపు, బిల్వాలను ఉపయోగించి ఆయుర్వేద వైద్యులు ఔషద వనమూలికలను తయారు చేస్తారు. తడి రంగుల కోసం, మోదుగ పువ్వుల్ని రాత్రంతా మరిగించి అవి పసుపు రంగులోకి మారేంత వరకు ఉంచుతారు. అది ఔషద లక్షణాలు కలిగి ఉంటుంది. అందుకని సహజమైన రంగు పొడులను చల్లుకోవడం వల్ల ఔషదంగా పనిచేస్తుందని అర్దం. సహాజ రంగులు ఆరోగ్యదాయకం, ప్రస్తుత కాలంలో కెమికల్స్ లేని రంగులతో మన పూర్వీకులు సూచించిన విధంగా సహజ సిద్దమైన రంగులతో జరుపుకోవడం ఆరోగ్యదాయకం. కామేపల్లి మండలం తో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో హోళీ వేడుకలు ఆరంభం కావడంతో సందడి నెలకొంది. ఈ పండుగ అంటే అందరికీ ఆనందమే...కానీ స్వయం కృతాపరాధం వలన ఇబ్బందులు కొని తెచ్చుకోకుండా జాగ్రత్తలు తీసుకోవడం మంచి. మనం ఆరోగ్యంగా ఉంటే రోజు పండుగనే అని కామేపల్లి మండల వ్యవసాయాధికారి బి. తారాదేవి ఆదివారం తెలిపారు. హోలీ వేడుకల్లో ప్రకృతి రంగులు వినియోగంతో ప్రయోజనాలు మెండుగా ఉన్నాయని పైగా ఆరోగ్యంతో పాటు ఆనందం కలుగుతుందన్నారు. రసాయనాల రంగుల వాడకంతో అనారోగ్యపరమైన సమస్యలు తలెత్తుతాయన్నారు. సహజ సిద్దమైన రంగుల వాడకం అన్ని విధాల శ్రేయస్సు కరం అన్నారు.

# కందుకూరులో జాతీయ స్థాయి ఒంగోలు ఎద్దుల పోటీలు

## ఎద్దుల బండ లాగుడు పోటీలు ప్రారంభించిన ఎమ్మెల్యే

సత్తుపల్లి, మార్చి 05, ప్రభాతవార్త:

సత్తుపల్లి నియోజకర్గంలోని వేంసూరు మండలం, కందుకూరు గ్రామంలో శ్రీ వెంకటేశ్వస్వామి కళ్యాణ మహోత్సవం వేడుకల సందర్భంగా పల్లె సంస్కృతి చాటి చెప్పే విధంగా జాతీయ స్థాయి ఒంగోలు వృషభ రాజములు బండ లాగుడు పోటీలు ఆదివారం ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. శ్రీ వెంకటేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవం సందర్భంగా 5,6,7,8వ తేదీలలో నాలుగు రోజుల పాటు నిర్వహించే జాతీయ స్థాయి బంగోలు జాతి వృషభ రాజముల బండ లాగుడు ఎడ్ల పోటీలను నిర్వహించడం జరుగుతంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ భారతదేశ సాంప్రదాయంలో రైతాంగ ప్రతీకకు చైతన్యంగా భావించే రైతన్నలకు వ్యవసాయ పనులకు చేదోడు వాదోడుగా ఉండే ఎద్దులను,



వాటి చరిత్రను కాపాడాలని రాబోయే తరానికి ఎద్దుల ప్రాముఖ్యతను తెలియజేయాలనే ముఖ్య ఉద్దేశంతో ప్రముఖ విద్యాధికులు, హెటిరో డ్రగ్ అధినేత, సాయి స్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్, రాజ్య సభ సభ్యులు బండి పార్ధసారథిరెడ్డి సహకారంతో వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం సందర్భంగా గ్రామస్థులు ఎద్దుల బండ లాగుడు పోటీలు, పురుషులకు కబడ్డి పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నాలుగు రోజుల పాటు జరిగే ఈ పోటీలను జలందరూ విజయవంతం చేయాలని ఎమ్మెల్యే సండ్ర కోరారు. ఈ ముగింపు కార్యక్రమాలకు రాష్ట్ర మంత్రులు నిరంజన్‌రెడ్డి, పువ్వాడ అజయ్ కుమార్, ఎంపిలు బండి పార్ధసారథిరెడ్డి, నామా నాగేశ్వరరావు, వద్దిరాజు రవిచంద్ర, జిల్లా ప్రజా ప్రతినిధులు, నాయకులు, తదితరులు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, ఆత్మ చైర్మన్ శీలపురెడ్డి హరికృష్ణారెడ్డి, వేంసూరు ఎంపిపి పగుట్ల వెంకటేశ్వరరావు, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు పాల వెంకటరెడ్డి, వెంకటేశ్వరస్వామి దేవస్థానం కమిటీ అధ్యక్షులు రాయల సత్యనారాయణ, ఉప సర్పంచ్ మందపాటి వెంకటరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు గొర్ల ప్రభాకర్‌రెడ్డి, ఉపేంధర్‌రెడ్డి, అప్పారావు, మారోజు సురేష్,, బండి జగదీష్‌రెడిడ్డి, బిఆర్ఎస్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు రావూరి శ్రీనివాసరావు, మురళీ, శ్రీనివాసచారి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఉపాధిహామీ పనులు ప్రారంభం

మహబూబాబాద్, మార్చి 05, ప్రభాతవార్త:

జిల్లాలోని అన్ని గ్రామపంచాయతీలలో ఉపాధిహామి పనులు ప్రారంభమయ్యాయని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఆదివారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ.. ఉపాధిహామి పనులకు హాజరుకావాలనుకుంటున్న కూలీలు తమతమ గ్రామపంచాయతీ ఫీల్డ్ అసిస్టెంట్ లేదా పంచాయతీ సెక్రటరీలను సంప్రదించి పనిని తక్షణమే పొందవచ్చున్నారు. అలాగే ఉపాధిహామీ పనికి సంబందించి ఇచ్చిన కొలతల ప్రకారం పనిచేసి గరిష్టంగా రూ. 257 పొందవచ్చున్నారు. రోజువారి వేతనం చేసిన పనిని బట్టి మత్రమే ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని జిలాళ్లలోని ఉపాధిహామి కూలీలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

### పన్నులతో ప్రజల నడ్డి విరుస్తున్న ప్రభుత్వం

డోర్నకల్, మార్చి 05, ప్రభాతవార్త:



డోర్నకల్ మున్సిపాలిటీ ఇంటి పన్ను విషయంలో భారీమొత్తంలో పన్నులు వేస్తూ సామాన్యప్రజల నడ్డి విరుస్తుందని డోర్నకల్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు ఖాదర్‌బాబా ధ్వజమెత్తారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ.. డోర్నకల్ మున్సిపాలిటీలో కనీస వసతులు కూడా లేవని, స్థానిక కురగాయల మార్కెట్‌లో టూవీలర్ పార్కింగ్ కూడా లేదన్నారు. డ్రైనేజీ తదితర ఏ ఒక్కటి సరిగా లేదని అయినా పన్నులు మాత్రం సకాలంలో కట్టాలంటున్నారని ఆరోపించారు. ధనికరాష్ట్రం అని చెప్పుకునే తెలంగాణ ప్రభుత్వం అందరు కూడా ధనికులే ఉంటారని భారీమొత్తంలో పన్నులు వేయడం ఎంతవరకు సమంజసం అన్నారు. సంవత్సరానికి ఒకసారి కూడా దోమల మందు పిచికారి చేయరని, బ్లీచింగ్ ఫౌడర్ అసలుకే వేయట్లేదని ఇవన్ని వదిలేసి కేవలం ఇంటిపన్నుల మీదనే వారి దృష్టి ఉంటుందన్నారు. ఇప్పటికైనా డోర్నకల్ మున్సిపాలిటి అభివృద్ధిపై దృష్టి పెట్టాలని లేనిపక్షంలో ఆందోళనలు నిర్వహించడం జరుగుతుందని హెచ్చరించారు.

### హనీ ట్రాప్‌లో పడొద్దు-ఎస్సై పవన్‌కుమార్

మరిపెడ, మార్చి 05, ప్రభాతవార్త:




మీకు తెలియని కొత్త సెల్‌నెంబర్స్ నుండి వచ్చే వీడియోకాల్స్ ప్రజలు లిఫ్ట్ చేసి హానీట్రాప్‌లో చొక్కొద్దని మరిపెడ ఎస్సై పవన్‌కుమార్ అన్నారు. ఆదివారం మున్సిపాలిటి కేంద్రంలోని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఆయన మాట్లాడుతూ.. ఇటీవల కాలంలో సైబర్ నేరాల్లో భాగంగా హానీట్రాప్‌కు సంబందించి సైబర్ నేరాలు బాగా జరుగుతున్నాయన్నారు. స్త్రీ, పురుషులు అనే తేడా లేకుండా ఈ హానీట్రాప్‌లో చిక్కుకుంటున్నారన్నారు. మీకు తెలియని కొత్త నెంబర్ల నుండి వచ్చే సందేశాలలో నేను సింగిల్ నాకు కొత్త ఫ్రెండ్ కావాలి, మీతో కలసి మాట్లాడాలి అంతా ఆన్‌లైన్‌లోనే అంటూ పరిచయం చేసుకొని కొన్నిగంటల్లోనే మీకు వీడియోకాల్స్ చేస్తారన్నారు. అలా వచ్చే వీడియోకాల్స్‌ని (వాట్సప్, ఇన్‌స్టాగ్రాం, ఫేస్‌బుక్) లిఫ్ట్ చేయకూడదన్నారు. ఒకవేళ లిఫ్ట్ చేయాల్సి వస్తే కెమెరాకు చేయి అడ్డంగా ఉంచాలన్నారు. తెలిసిన వారైతేనే ఫోన్‌లో మాట్లాడాలన్నారు. అమ్మాయి కదా మాట్లాడేది అని వారు చెప్పినట్లు చేస్తే హనీ ట్రాప్‌లో పడేలా చేస్తారన్నారు. సైబర్ ఉచ్చులో పడితే 1930నెంబరుకు డయల్ చేయాలని లేదా దగ్గరలోని పోలీస్‌స్టేషన్‌లో పిర్యాదు చేయాలని తెలిపారు.

### ప్రీతి మృతి కారుకులను కఠినంగా శిక్షించాలి



మహబూబాబాద్, మార్చి 05, ప్రభాతవార్త:

ఇటీవలె సీనియర్ వైద్యవిద్యార్ధి సైఫ్ వేదింపులు భరించలేక ఆతహత్యకు పాల్పడ్డ వైద్యవిద్యార్ధి దారావత్ ప్రీతి మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని గిరిజన సామాజిక చైతన్యవేధిక రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు కిషన్‌నాయక్ డిమాండ్ చేశారు. శనివారం అంబేద్కర్ సెంటర్‌లో మాట్లాడుతూ.. నిందితునితోపాటు హెచ్ఒడి, ప్రిన్సిపల్‌పై ఎస్సీ, ఎస్టీ కేసునమోదు చేయాలని కోరారు. ప్రీతి చనిపోయి 15రోజులు కావోస్తున్నా ఇప్పటివరకు ఆమె మరణంపై స్పష్టత ఇవ్వకపోవడం చోచనీయం అన్నారు. ఈ కేసును పక్కదారి పట్టించే ప్రయత్నం జరుగుతుందని వెంటనే సీబిఐ లేదా సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి నిందితులను కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు కామ సంజీవరావు, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డెల రాంమూర్తి, ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు బొడ రమేష్, వడ్డరిసంఘం రాష్ట్ర నాయకులు గుంజె హన్మంతు, ఎబిఎస్, ఎమ్మార్పిఎస్ నాయకులు గునగంటి వెంకన్న, మందుల వీరన్న పాల్గొన్నారు.

# ఖబర్దార్ కోమటిరెడ్డి పద్దతి మార్చుకో

నెల్లికుదురు, మార్చి 5, ప్రభాతవార్త



ఖబర్దార్ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి నీ పద్దతి మార్చుకో, ఒక్కర్ని అనే ముందు నీ గతి ఏమిటో చూసుకోమ్మని రాష్ట్ర ఎంపిటీసి సంఘం ప్రధాన కార్య దర్శి, మండలంలోని నైనాల ఎంపిటీసి పెరుమాండ్ల గుట్టయ్యగౌడ్ హెచ్చరించారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ.....కోమటిరెడ్డి వెంక ట్‌రెడ్డి అనే నీకు ఎంపిగా ఉండాల్సిన లక్షణాలు లేవ న్నారు. కేవలం మాట మాట్లాడటం కూడ రాని నీవు గౌడ్ సహోదరుడైనా చెరుకు సుధాకర్‌ని చంపుతానిని బెదిరిస్తావా..నీ మాటలన్నీ తెలంగాణ సమాజానికి యూట్యూబ్ ద్వార లీకైనందున ఎంపిగా నీవు మాట్లాడిన మాటలపై సభ్య సమాజం సిగ్గుపడ్తుందన్నారు. ఎంతమందిని నీవు చంపిస్తావని, ఎన్ని అస్పత్రులు కూల్చుతావని ప్రశ్నించారు. గౌడబిడ్డలే నీకు ఎంపిగా భవిష్యత్ ఇచ్చిన విషయం మర్చిపోయవా అన్నారు. ఇప్పటికైన నీకు జ్ఞానోదయమైతే వెంటనే చెరుకు సుధా కర్‌తోపాటు కుటుంబ సభ్యులకు క్షమాపన చెప్పాలని లేనియెడల గౌడలంతా ఏకమై నిన్ను ప్రశ్నించడానికి వస్తామన్నారు. కాంగ్రేస్‌పార్టీలో ఉంటూ,కాంగ్రేస్ పార్టీకి కీడు తలపెడ్తున్న ద్రోహి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిపై అధిష్టానం క్రమశిక్షణ చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ఆయుష్మాన్ భారత్ పథకం ప్రారంభం

కోదాడ రూరల్, మార్చి 5 ప్రభాతవార్త



మున్సిపాలిటీ పరిధిలోని 22, వార్డులో వేర్వేరుగా ఆదివారం ఆయుష్మాన్ భారత్ పథకం ఈ కేవైసీని వార్డు కౌన్సిలర్లు కోట మధ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్బంగా వార్డు ప్రజలకు ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ ఆదేశాల మేరకు ఆయుష్మాన్ భారత్ పథకాన్ని ఆన్‌లైన్ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు చందు నాగేశ్వరరావు, టిఆర్ఎస్ పట్టణ ప్రచార కార్యదర్శి తొగరు మధు, వార్డు పెద్దలు బొర్రా వంశీ. రాచకొండ సత్యం, తాడేపల్లి విజయ్, బంగారపు కరుణాకర్, తిమ్మారెడ్డి తరుణ్, పవన్, తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా మున్సిపాలిటీ పరిధిలోని 30వ వార్డులో కౌని ్సలర్ పెండెం వెంకటేశ్వర్లు ఆయుష్మాన్ భారత్ ఈ కేవైసీ పథకాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గండుపునేని పద్మ నాగేశ్వరరావు, తిపిరిశెట్టి సుశీల రాజు, ఆలేటి పెద్ద సత్యనారాయణ, బెలిదె వెంకటరమణ, తంగెళ్ల సురేష్, ఎర్ర హనుమంతరావు, రాపోలు శ్రీనివాస్, పాయిలి వెంకటేశ్వర్లు, ఆర్‌పిలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రవేశ పరీక్షకు 468 మంది విద్యార్థులు హాజరు

నడిగూడెం, మార్చి 5 ప్రభాతవార్త



2023-34 విద్యా సంవత్సరానికి గాను తెలంగాణ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర ్యంలో ఇంటర్మీడియెట్ ప్రథమ స ంవత్సరంలో చేరేందుకు గాను ఆదివారం నడిగూడెం సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో నిర్వహించిన సీవోఈ సెట్ ప్రశాంతంగా జరిగింది. 504 మంది విద్యార్థులకు గాను 468 మంది విద్యార్థులు హాజరు కాగా 36 మంది గైర్హాజరైనట్లు చీఫ్ సూపరింటెండెంట్ సిహెచ్. ధనవిజయలక్ష్మి తెలిపారు. ఉదయం 10 గంటల నుండి మద్యాహ్న ం 1 గంటల వరకు పరీక్ష నిర్వహించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ ్బందులు కలగకుండా సౌకర్యాలు కల్పించి పకడ్బందీగా ప్రవేశ పరీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిపారు ్టమెంటల్ ఆఫీసర్ హసీనా బేగం తదితరులు పాల్గొన్నారు.

## నేడు కామదహనం- రేపు హోళీ

ఖానాపూర్, ప్రభాతవార్త :



ఖానాపూర్‌లోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో హిందూ ఉత్సవ సమితి అధ్యక్షుడు రాచమల్ల రాజశేఖర్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమానికి ఖానాపూర్ మున్సిపల్ చైర్మెన్ అంకం రాజేంధర్ హాజరయ్యారు.హిందూ ఉత్సవ సమితి అల్లాడి వెంకటేశ్వర్లు, విడిసి అధ్యక్షులు సతీష్‌రావు దేశ్‌పాండే, తిమ్మాపూర్ డివిసి అధ్యక్షులు బిసి రాజన్న, ఆలయ పురోహితులు, వేదశాస్త్ర పండితులు శ్రీమాన్ చక్రపాణి, బ్రాహ్మణ సంక్షేమ సంఘం అధ్యక్షులు పిసుపాఇ వెంకటప్పయ్య, హిందూ ఉత్సవ సమితి సభ్యుల సమక్షంలో ఖానాపూర్‌లో 6వ తేది సోమవారం రోజు రాత్రి కామదహనం, అలాగే 7వ తేది మంగళవారం రోజు హోళీ పండుగను జరుపుటకు నిర్ణయించారు. కావున ఖానాపూర్ ప్రజలందరూ మంగళవారం రోజున హోళీ పండుగను జరుపుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తుమ్మెనపల్లి లక్ష్మణ్, గంటసాల గంగాధర్, బాలసంకుల రాజేంధర్‌సింగ్, లక్ష్మినారాయణ, చింతామణి శ్రీనివాస్ కృష్ణస్వామి, కౌట మహేష్, వెంకటేశ్వర స్వామి దేవస్థాన ప్రధాన కార్యదర్శి నిమ్మల రమేష్, తోట సత్యం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సైన్స్ ఫెయిర్ వేడుకలు

కోదాడ రూరల్, మార్చి 5 ప్రభాతవార్త



స్థానిక జయ పాఠశాలలో ఆదివారం జయ సృష్టి 2023 పేరుతో సైన్స్ ఫెయిర్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ ప్రదర్శనలో విద్యార్థులు తమ పాఠ్య పుస్తకాలలోని వివిధ రకాల అంశాలను ప్రయోగాల రూపంలో వివరించారు. భౌతిక, రసాయన, సాంఘిశాస్త్ర. జీవశాస్త్రాల్లో విషయాల అనువర్తనాలను సులువుగా అర్ధమయ్యేలా తమ ప్రయోగాలతో వివరించారు. రక్త పరీక్షలు నిర్వహించి మెడికల్ క్యాంపులు, సంస్కృతి సంప్రదయాలు తెలిపే బొమ్మల కొలువు, భయకంపితులను చేసిన డెవిల్ హౌస్, హైడ్రాలిక్ మిషన్స్, పిఎస్ఎల్‌విసి 33, 37 నమూనాలు, నానో ట్యూబ్ నమూనా, ఎలక్ట్రానిక్ హోమ్ అప్లయన్సెస్ కం ట్రోల్డ్ బై రిమోట్ ఫుడ్ కోర్టు సందర్శకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంఈవో సలీం షరీఫ్ మాట్లాడుతూ జయ సృష్టిని ప్రతి సంవత్సరం నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత, శా స్త్రీయ నైపుణ్యాన్ని పెంపొందించగలుగుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు బింగి జ్యోతి, ప్రధానోపాధ్యాయులు చిలువేరు వేణు, ఉపాధ్యాయులు,




## ఈనెల 8న తొర్రూరుకు కేటీఆర్ రాక

తొర్రూరు రూరల్,మార్చి05,ప్రభాతవార్త



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈ నెల 8న బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్, రాష్ట్ర ఐటి,పురపాలక,పట్టణాభివృద్ధి శాఖ మంత్రి కేటీఆర్ తొర్రూరుకు వస్తున్నారని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తెలిపారు. ఆదివారం హెలిప్యాడ్, బహిరంగ సభాస్థలం, పార్కింగ్ స్థలాలను మంత్రి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. 20వేలమంది మహిళలతో భారీ బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందన్నారు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారన్నారు. పట్టణ అభివృద్ధి మీద సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహిస్తారన్నారు. ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ కె.శశాంక, ఎస్పీ శరత్ చంద్ర పవార్, డిఆర్‌డివో, ఆర్డివో, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## హైకోర్టు ఆదేశాలతో 500 మందికే ర్యాలీలో అనుమతి

### - భైంసా ఏఎస్పీ కాంతిలాల్ పాటిల్

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లా కేంద్రంలోని భైంసా పట్టణంలో జరిగే ఆర్ఎస్ఎస్ ర్యాలీకి హైకోర్టు ఆదేశాలకు అనుగుణంగా 500 మంది వరకే ర్యాలీలో అనుమతి ఉందని, ప్రార్థన స్థలాలకు 300 మీటర్ల దూరం నుంచే ఈ ర్యాలీ నిర్వహించాలని, భైంసాలోని శిశుమందిర్ పాఠశాల నుంచి 3 కిలోమీటర్ల మేర ఆర్ఎస్ఎస్ ర్యాలీ కొనసాగుతుందని భైంసా ఏఎస్పీ కాంతిలాల్ పాటిల్ అన్నారు. గతంలో క్రిమినల్ కేసులు ఉన్నవాళ్లు ర్యాలీలో పాల్గొనవద్దని, అలా ఎవరైనా కనిపిస్తే తప్పకుండా కేసులు నమోదు చేస్తామని ఏఎస్పీ తెలిపారు. సమస్యాత్మక ప్రాంతమైన భైంసా పట్టణంలో ప్రజలు పోలీసులకు సహకరించాలని, ఆర్ఎస్ఎస్ ర్యాలీని విజయవంతం చేసుకోవాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా చూసుకోవాలని ఏఎస్పీ కాంతిలాల్ పాటిల్ అన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలపై కెసిఆర్ చిన్నచూపు

చిట్యాల, మార్చి 5 ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై తెలంగాణ ప్రభుత్వం, కెసిఆర్ చిన్నచూపు చూస్తున్నారని బిజెపి జిల్లా పార్టీ కార్యవ్గ సభ ్యుడు పల్లపు బుద్దుడు విమర్శించారు. బడుగు బలహీన వర్గాల ప్రజలను దృష్టిలో పెట్టుకుని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అంతో ్యదయ సిద్ధాంతంతో ప్రతి ఒక్కరికీ ఆరోగ్యం, ఆహారం అందుబాటులో ఉండేలా వివిధ పథకాలను ప్రవేశపెడుతున్నారని తెలిపారు. ఆయుష్మాన్ భారత్ పథకం ద్వారా 1665 రకాల రోగాలకు చికిత్స ఉచిత ంగా అదుతుందని తెలిపారు. అన్ని రంగాల్లో కేంద్ర ప్రభుత్వం వాటాలు ఇస్తూ కేంద్ర ప్రభుత్వం అండగా ఉంటే రాష్ట్ర ప్రభుత్వం మాత్రం కేంద్ర పథకాలను ప్రజలకు అందుబాటులో లేకుండా చేస్తుందని విమర్శించారు. కేంద్రం అమలు చేస్తున్న అన్ని పథకాలను రాష్ట్ర ప్రజలకు అందేలా చూడాలని ఈ సందర ్బంగా ఆయన డిమాండ్ చేశారు.

# స్వరాష్ట్రంలో కూడా మారని ఎరుకల జీవితాలు

కేసముద్రం, మార్చి 5, ప్రభాతవార్త

తెలంగాణ సాధన ఉద్యమంలో ముందుండి పోరాడిన ఎరుకల జీవితాలు స్వరాష్ట్ర సాధన తర్వాత కూడా ఏమాత్రం మారలేదని తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షుడు పేరం వీరస్వామి ఆవేదన వ్యక్తం చేసారు. విలేజి కేసముద్రంలో ఆదివారం జరిగిన ఆ సంఘ మండల సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎరుకల సామాజిక వర్గాన్ని కేవలం తమ ఓటు బ్యాంకు మాదిరిగానే రాజకీయ పార్టీలు భావిస్తున్నాయని అన్నారు. ఇప్పటికీ ఎరుకల జీవితాలు ఊరికి దూరంగా ఉంటున్నాయని అన్నారు. జనాభా ప్రాతిపదికన, ఓట్ల శాతంగా తమ సంఖ్యకు అనుగుణంగా తమకు ఆశించిన రాజకీయ ప్రాతినిధ్యం దక్కడం లేదన్నారు. చట్టసభల్లో స్థానం లేకుండా చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా ఎరుకుల కులస్తులందరూ ఏకతాటిపైకి చేరి హక్కుల కోసం, అందాల్సిన ప్రయోజనాల కోసం ఉద్యమించాలన్నారు. రాష్ట్రంలోని ఎరుకల కులస్తులందరికీ డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇవ్వాలని, ఆర్థికాభివృద్ధికి రుణాలు



అందించాలని డిమాండ్ చేసారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు రాగం మల్లయ్య, కట్ల పాపయ్య, కూతాటి యాకయ్య, కుంభం ప్రశాంత్, కట్ట చిన్నవెంకన్న, దేవ రాజు ఎల్లయ్య, దాసరి వీరన్న, కట్ట ఉపేందర్, పెద్ద రవీందర్, సోమ న్న, చిన్నరవీందర్

# మనువాదానికి వ్యతిరేకంగా ఉద్యమించాలి




కేసముద్రం, మార్చి 5, ప్రభాతవార్త

పురుషాధిపత్యాన్ని స్థిరీకరిస్తున్న మనువాదానికి వ్యతిరేకంగా మహిళలు ఉద్యమించాలని పిఓడబ్ల్యు జిల్లా కార్యదర్శి బొమ్మనబోయిన అనసూర్య అన్నారు. అంతర్జాతీయ శ్రామిక మహిళా వారోత్సవాలలో భాగంగా పిఓడబ్ల్యు ఆధ్వర్యంలో ఆదివారం కేసముద్రంలో నిర్వహించిన సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో బిజెపి అధికారం చేపట్టిననాటి నుండి పురుషాధిపత్యం పెరిగిపోతున్నదన్నారు. దేశంలో, రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న దౌర్జన్యాలు, అత్యాచారాలు, దాడులు, హత్యలను అరికట్టడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని ధ్వజమెత్తారు. విద్యాలయాల్లో ర్యాగింగ్ పేరుతో వికృత చేష్టలు చేస్తున్నా పాలకులు పట్టించుకోవడం లేదన్నారు. మద్యం, మత్తు పదార్థాలు అరికట్టకపోవడం వల్లనే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయన్నారు. మహిళల రక్షణ కోసం ఏర్పాటు చేసామని చెప్పుకుంటున్న చట్టాల అమలులో పారదర్శకత లోపం వల్ల బలహీనులకు న్యాయం జరగడం లేదన్నారు. మత్తు పదార్థాలను, అశ్లీల సినిమాలు, సాహిత్యాలను, మద్యాన్ని నిషేధించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యు నాయకకులు జీనుగు పద్మ, బుజ్జి, తారమ్మ, కమలమ్మ, విజయ, భద్రి, అనసూర్య, కాంతి, శిరీష, రోజా, గీత, చుక్కమ్మ పాల్గొన్నారు.

# జాతీయ రహదారి(163)పై ప్రైవేటు వ్యాపారుల సిసి నిర్మాణాలు

గోవిందరావుపేట ప్రభాతవార్త:

గోవిందరావుపేట మండలంలోని పసర పోలీస్ స్టేషన్ వెనుక ప్రాంతంలో ఉన్న పెట్రోల్ బంకు వద్ద 163వ జాతీయ రహదారిపై ఆదివారం పెట్రోల్ బంకు లీజుకు తీసుకున్న వ్యక్తి రహదారికి నిలువుగా స్పీడ్ బ్రేకర్ల సిసి నిర్మాణాలు చేశారు. పెట్రోల్ బంకులు పనిచేస్తున్న మేనేజర్‌ను వివరణ కోరగా తమ యజమాని రాజిరెడ్డి నిర్మాణం చేపట్టమంటే చేపడుతున్నామని తెలిపారు. సదరు లీజుకు తీసుకున్న రాజిరెడ్డి ఫోన్‌లో వివరణ కోరగా పసర పోలీస్ స్టేషన్ సిఐ శంకర్ స్పీడ్ బ్రేకర్ల నిర్మాణం చేయమని సలహా ఇచ్చినందున తాను నిర్మాణం చేపట్టినట్లు చేప్పారు. ఇతర జాతీయ రహదారి అధికారులు ఎవరైనా అనుమతించారు అంటే అలాంటిది ఏమి లేదని తెలిపారు. ఈ విషయమై సీఐ శంకర్‌ను ఫోన్‌లో వివరణ కోరగా తనకు ఎలాంటి సంబంధం లేదని తను ఎలాంటి నిర్మాణాలు చేయమని చెప్పలేదని చెప్పారు. ఈ స్పీడ్ బ్రేకర్లు నిర్మిస్థున్న ప్రాంతంలో ఇప్పటికీ ఎనిమిది మంది టు వీలర్ ప్రయాణికులు మృతి చెందారు. ఈ విధంగా ప్రతి నెల ఒకరు ఇద్దరు ద్విచక్ర వాహనదారులు మృతి చెందుతూ ఉండడంతో స్పందించిన పోలీసు యంత్రాంగం ఎస్ఐ కరుణాకర్‌రావు ప్రమాదాల నివారణ కోసం ఇక్కడ భారీకేడ్లతో మూసి ఉంచారు. సదరు బంకు యజమాని తన స్వార్ధ ప్రయోజనాల కోతసం తన వ్యాపారం కోసం ప్రజల ప్రాణాలను ఫణంగా పెట్టాలనే ఉద్దేశంతో భారీ కేడ్లను పక్కకు పెట్టి స్పీడ్ బ్రేకర్ల నిర్మాణం చేపట్టినట్లు స్థానికులు తెలుపుతున్నారు. ఈ ప్రాంతంలో పదే పదే ప్రమాదాలు జరుగుతుండడంతో



గ్రామస్తులు, పాత్రికేయులు, ప్రజాప్రతినిధులు విజ్ఞప్తి మేరకు పోలీసులు భారీ కేడ్లను ఏర్పాటు చేస్తే తన గిరాకీ పోతుందని ప్రజల ప్రాణాలు పోయిన పర్వాలదు తన వ్యాపారం సజావుగా కొనసాగాలని దురుద్దేశంతో జాతీయ రహదారి అధికారుల ప్రమేయం లేకుండా నిబంధనలకు విరుద్ధంగా స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేస్తున్నారని దీనిపై వెంటనే జాతీయ రహదారి అధికారులు చర్యలు చేపట్టాలని లేనట్లయితే ఆందోళన చేస్తామని గ్రామస్తులు తెలుపుతున్నారు.

## నేడు పొనుగోడులో మిల్లెట్ ఫెస్ట్

గూడూరు, మార్చి 5, ప్రభాతవార్త

మహిళా శిశు మాసోత్సవాల్లో భాగంగా ఈనెల 6న మండలంలోని పొనుగోడు గ్రామంలో మిల్లెట్ ఫెస్టివల్‌ను నిర్వహిస్తున్నట్లు గూడూరు ఐసిడిఎస్ సిడిపిఓ నిలోఫర్‌అజ్మీ తెలిపారు. అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరంగా 2023ను గుర్తించిన నేపథ్యంలో జిల్లా శిశుసంక్షేమశాఖ ఆధ్వర్యంలో మాసోత్సవాలు నిర్వహించడం జరుగుతున్నదని, ఇందులో భాగంగా గూడూరు మండలానికి సంబంధించి ఈ ఉత్సవాలను మండలంలోని పొనుగోడు గ్రామంలో ఉన్న రైతువేదిక భవనంలో సోమవారం ఉదయం 11 గంటలకు మిల్లెట్ ఫెస్ట్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మండలంలోని అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ వేడుకలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన బడే నాగజ్యోతి

మంగపేట రూరల్ ప్రభాతవార్త:

మంగపేట మండలం రమణక్కపేట గ్రామానికి చెందిన మునిగల వినయ్‌కుమార్(19) గత రాత్రి మరణించగ విషయం తెలిసిన ములుగు జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బడే నాగజ్యోతి స్థానిక నాయకులతో కలిసి రమణక్కపేటలోని వారి స్వగృహానికి వెళ్లి వారి పార్థివదేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. చేతికి అందిన కొడుకుని కోల్పోయి శోకసంద్రంలో ఉన్నా వారి కుటుంబాన్ని చూసి చలించి పోయారు. వారి కుటుంబానికి మనోధైర్యం ప్రసాధించాలని ఆ దేవుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో రమణక్కపేట గ్రామకమిటి అధ్యక్షులు బట్ట సందీప్, మల్లూరు రైతు కోఆర్డినేటర్ జి.రమేష్, పాలయిగూడెం గ్రామాకమిటీ అధ్యక్షులు బియ్యం శ్రీను, సీనియర్ నాయకులు ఏడుకొండలు, బట్ట యుగేందర్, గుమ్మల కోటేశ్వర్, చదలవాడ అఖిల్, గుమ్మల సాయి, మునిగల అంజిబాబు, సుదీర్ తదితరులు పాల్గొన్నారు.

# గూడూరు వార్త

గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం

## కెనాల్ ఓటి పాయింట్ కోసం వినతి



కేసముద్రం, మార్చి 5, ప్రభాతవార్త

మండలంలోని కల్వల గ్రామం శివారు నుండి ప్రవహిస్తున్న ఎస్ఆర్ఎస్పీ డిబిఎం 48 కాల్వకు ఓటి పాయింట్ ఏర్పాటు చేయాలని ఆ ప్రాంత రైతులు మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌కు విజ్ఞప్తి చేసారు. ఈమేరకు ఆదివారం మహబూబాబాద్ తరలివెళ్లిన రైతులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయనను కలిసి వినతిపత్రం ఇచ్చారు. రైతుల వినతికి స్పందించిన ఎమ్మెల్యే వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి ఓటి పాయింట్ ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎమె ్మల్యేను కలిసిన వారిలో లింగాల పిచ్చయ్య, మామిడాల శ్రీనివాస్, ఎదునూరి శ్రీనివాస్, రామ్మోహన్‌రెడ్డి, వెంకన్న, బాలకృష్ణారెడ్డి, యాదాద్రి, సత్యనారాయణ, వెంకట్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## 11న గూడూరు అంగడిలీజు గ్రామసభ

గూడూరు, మార్చి 5, ప్రభాతవార్త

గూడూరు అంగడి లీజు గ్రామసభ ఈనెల 11న నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ రమేష్‌నాయక్, కార్యదర్శి భీమానాయక్ తెలిపారు. గూడూరు గ్రామపంచాయతి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంగడి ఈ సంవత్సరపు లీజు గడువు ఈనెల 31తో ముగుస్తున్నందున తిరిగి 2023-24 సంవత్సరానికి అంగడిని లీజుకు ఇవ్వవలసి ఉందన్నారు. ఇందుకు గాను గ్రామపంచాయతి పాలకవర్గం, పెసా కమిటీ సంయుక్తంగా నిర్ణయం తీసుకొని తీర్మానించిన మేరకు ఈ నెల 11న ఉదయం 11 గంటలకు గ్రామపంచాయతి కార్యాలయంలో ఈ అంగడి లీజు గ్రామసభ ఉంటుందని, పెసా చట్టం ప్రకారం నిర్వహిస్తున్న ఈ లీజులో కేవలం గ్రామపంచాయతి పరిధిలోని గిరిజనులు మాత్రమే పాల్గొనాలని వారు తెలిపారు. లీజు కోరు వారు రూ.2 లక్షల డిపాజిటును బ్యాంకు డిడి రూపంలో లేదా నగదు రూపంలో ఈనెల 10వ తేదీ సాయంత్రం లోపు మాత్రమే గ్రామపంచాయతి కార్యాలయంలో చెల్లించాలని తెలిపారు. పూర్తి వివరాల కోసం గ్రామపంచాయతి కార్యాలయ పనివేళల్లో సంప్రదించవచ్చని వారు తెలిపారు.

## అలంకానిపేటలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



నెక్కొండ, మార్చి 5, ప్రభాతవార్త

మండలంలోని అలంకానిపేట తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఆశీర్వాదంతో నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత పెద్ది సుదర్శన్‌రెడ్డి కృషితో అలంఖానిపేట గ్రామానికి 35 లక్షల సీసీ రోడ్లను మంజూరు చేయడం జరిగింది. అట్టి రోడ్డు పనులను సర్పంచ్ అనంతలక్ష్మి రవి ఆదివారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు కర్పూరపు శ్రీనివాస్, మాజీ స్టేట్ మార్క్‌ఫెడ్ డైరెక్టర్ సూరం రాజిరెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు చీకరటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కేసీఆర్ పాలనలోనే మహిళలకు మహర్ధశ



## మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

**తొర్రూరు రూరల్, మార్చి05, ప్రభాతవార్త**

సీఎం చంద్రశేఖర్‌రావు పాలనలోనే మహిళలకు మహర్ధశ కలిగిందని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. ఆదివారం ఎర్రబెల్లి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళాదినోత్సవ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. మహిళా సాధికారత కోసం సీఎం కేసీఆర్ అనేక పథకాలు అమలు చేస్తున్నారన్నారు. మహిళా దినోత్సవం కానుకగా రాష్ట్రంలో మహిళా ఆరోగ్యపథకాన్ని తెస్తుందన్నారు. అభయహస్తం మహిళల్లో అర్హులైన వారందరికి పెన్షన్‌లు ఇవ్వాలని సీఎం నిర్ణయించారన్నారు. మహిళల అభివృద్ధితోనే దేశప్రగతి పురోగతి జరుగుతుందన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా డ్వాక్రాసంఘాల బలోపేతం మనరాష్ట్రంలోనే జరిగిందన్నారు. మహిళాదినోత్సవం సందర్భంగా ఈ నెల 8న మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా కుట్టుమిషన్ శిక్షణ పూర్తిచేసుకున్న 500మందికి కుట్టమిషన్‌లు, సర్టిఫికెట్ల పంపిణీ చేస్తామన్నారు. అలాగే తనను ఇంతగా ఆదరించి గెలిపిస్తున్న నియోజకవర్గంలోని మహిళలను కాపాడుకునే బాధ్యత తనదేనని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా ప్రజాప్రతినిధులు, పార్టీ మహిళా విభాగం నేతలు, పలువురు మహిళలు పాల్గొన్నారు.

# నాణ్యత లోపంతో కూలిన వాటర్ ట్యాంక్

**గోవిందరావుపేట ప్రభాతవార్త:**



గోవింరావు పేట మండలంలోని పసర అటవీ క్షేత్ర కార్యాలయ పరిధిలో వన్య ప్రాణి విభాగం అధికారుల ఆధ్వర్యంలో గుండ్ల వాగు పక్కనే ఉన్న నర్సరీలో నిర్మించిన వాటర్ ట్యాంక్ గత కొద్ది నెలల క్రితం కూలిపోయింది. ఎలాంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో అధికారి ఘనం ఊపిరి పీల్చుకన్నారు. గత సంవత్సరంకు ముందు ట్యాంక్ నిర్మాణాన్ని అధికారులు స్వయంగా మెటీరియల్ తెచ్చి కూలీలతో నిర్మించారు. పక్క నర్సరీలలో ఉన్న ట్యాంకులు పదిలంగా ఉండి ఈ నర్సరీలో నిర్మించిన ట్యాంకు కూలిపోవడంతో సదరు యంత్రాంగం కంగుతింది. దీనిని సవరించుకునే నేపధ్యంలో నిర్మించిన కూలీ మేస్త్రిపై నిపం నెట్టాలని అతన నుండి పరిహారం రాబట్టాలని పసర పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.



ఇప్పటికే సదర్ మేస్త్రిని పోలీసులు పలుమార్లు విచారించి మాట్లాడుకోవాలని సూచించినట్లు మేస్త్రి రమేష్ తెలుపుతున్నారు. లేనియెడల కేసు నమోదు చేస్తామని హెచ్చరిస్తున్నట్లుగా వాపోయారు. పోలీస్ స్టేషన్‌కు రమ్మనడం కేసు పెడతాను అని పోలీసులు అనడం వల్ల మానసిక ఆందోళనకు గురి అవుతున్నానని రమేష్ తెలిపారు. తన కుటుంబానికి తనే పెద్ద దిక్కునని తనకు ఏమైనా జరిగితే కుటుంబం వీధిన పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై అటవీ క్షేత్ర అధికారిని వివరణ కోరగా తనే వాటర్ ట్యాంకులు పూర్తిగా నిర్మిస్తానని ముందుకు రావడం జరిగిందని, మెటీరియల్ కూడా అవసరమైన స్థాయిలో తనే తీసుకువచ్చాడని, తాము పేమెంట్ చేయడం జరిగిందని తెలిపారు. తన అనుభవ రాహిత్యం వల్లే ఈ సంఘన జరిగిందని తాను భావిస్తున్నానని జరిగిన దానికి అనుభవం లేని పనితనం బాధ్యత అయినందున తిరిగి మెటీరియల్ అందిస్తాను నిర్మించమని కోరుతున్నాను తప్ప అంతకంటే ఏమి లేదని అన్నారు.

# మెడికో విధ్యార్ధిని ప్రీతి ఎంజిఎంలోనే చనిపోయింది

## డెడ్ బాడీని నిమ్స్‌కు పంపి సినీఫక్కీలో నాటకం ఆడారు

## ప్రభుత్వం ఓ వర్గానికి చెందిన నిందుతునికి కొమ్ము కాస్తున్నారు

## కుటుంబ సభ్యులను రాష్ట్ర పోలీసులు బెధిరించారు

## వరంగల్‌లో బండి సంజయ్ సంచలన వాక్యలు



**వరంగల్ ప్రభాతవార్త మార్చి 05:**

కాకతీయ మెడికల్ కళాశాలలో చదువుతున్న మెడికో విధ్యార్థిని ధరావతు ప్రీతి ఆత్మహత్య చేసుకున్న రోజే వరంగల్ ఎంజిఎంలోనే చనిపోయిందని తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు కరీంనగర్ ఎంపి బండి సంజయ్ సంచలన వాఖ్యలు చేశారు. ఆదివారం వరంగల్‌లోని పోచమ్మమైధాన్ కూడలి నుండి కాకతీయ మెడికల్ కళాశాల వరకు వరంగల్ జిల్లా బిజెపి గిరిజన మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన కొవ్వొత్తుల ర్యాలీలో ఆయన ముఖ్య అతిదిగా పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ విధ్యార్థులు తిరగ బడుతారని రాష్ట్ర ప్రభుత్వం డైరెక్షన్‌లో వరంగల్ ఎంజిఎం వైధ్యులు నాటకం ఆడారని అన్నారు. ఎంజిఎంలో చనిపోయిన ప్రీతి శవాన్ని సినిమాలో లాగ నాటకమాడారని హైద్రాబాద్ నిమ్స్‌కు తరలించి శవానికి వైద్యం చేశారని అన్నారు. నిందుతుడు ఓ వర్గానికి చెందిన వాడు కావడంతో రాష్ట్ర ప్రభుత్వం ఆ వర్గానికి కొమ్ము కాస్తుందని భాధితురాలు ఓ ధలిత ఎస్టీ అమ్మాయికి అన్యాయం చేశారని అన్నారు. హిందు దర్మంకు విరుద్దంగా శాస్త్ర ప్రకారం కాకుండా ప్రీతి అంత్యక్రయలు నిర్వహించారని రాష్ట్రంలో నియంత పాలన కోనసాగిస్తున్నారని అన్నారు. ప్రీతి ఆత్మ హత్య కేసును సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని నిందుతున్ని కఠినంగి శిక్షించాలని అప్పుడే ప్రీతి ఆత్మకు శాంతి చేకూరుతుందని అన్నారు. ఈ కేసులో రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించడం లేదని రాష్ట్రంలో శాంతి భధ్రతలను కాపాడడంలో విఫలం కావడంతో హైద్రాబాద్‌లో నిరసన ధీక్ష చేయనున్నట్లు తెలిపారు. ఎన్‌సిఆర్‌సి నివేధిక ప్రకారం తెలంగాణలో గద ఏడాదితో పోలిస్తే 11శాతం నేరాల సంఖ్య పెరిగిందని కెసిఆర్‌కు ఏమాత్ర చిత్తశుద్ధీ ఉన్నా ప్రీతి కేసులో నిందుతున్ని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బ్యానర్లను తొలగించడం పిరికి పంద చర్య: వరంగల్ తూర్పులో బిజెపి శ్రేణుల ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన బ్యానర్లను తొలగించాలని మున్సిఫల్ అధికారులపై ఫైర్ అయ్యి తీసేయంచిన తూర్పు ఎమ్మెల్యే బిజెపికి భయ పడుతున్నాడని అన్నారు. ప్రభుత్వ అధికారులు అదికార పార్టీ నాయకులకు ప్రతిపక్ష పార్టీలను ఒకే విధంగా చూడాలని ఏక పక్షనిర్ణయాలు మంచివి కావని అన్నారు. అధికారం శాశ్వతం కాదని పరిస్థితులు ఎప్పుడూ ఒకేలా ఉండవని అధికారులు ఎమ్మెల్యేకు తొత్తులా మారాల్సిన అవసరం లేదని అధిఆధికారులు తూర్పు ఎమ్మెల్యే గర్తించుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, ఏనుగుల రాకేశ్ రెడ్డి, మార్నేని ధర్మారావు, రావు పద్మ, కొండేటి శ్రీదర్, కుసుమ సతీష్‌బాబు, ఎర్రబెల్లి ప్రదీప్‌రావు, జిల్లా బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సభ్యుల పిల్లలకు నగదు ప్రోత్సాహకాల పంపిణీ

**భీమదేవరపల్లి ప్రభాతవార్త మార్చి 05:**

మండల కేంద్రంలోని ముల్కనూర్ వ్యవసాయ బ్యాంకు సభ్యుల పిల్లలకు ప్రోత్సాహకాలను సంఘం అధ్యక్షులు ప్రవీణ్‌రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆదివారం బ్యాంక్ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ సభ్యుల పిల్లలు ఉన్నత విధ్యను అభ్యసించి జీవితంలో ఉన్నత శిఖరాలను అదిరోహించాలనే ఉద్దేశంతో 2008 నుండే ప్రోత్సహాకాలను అందజేస్తున్నామని తెలిపారు. ఇప్పటి వరకు ఇంజనీరింగ్, మెడిసిన్, ఫార్మసి, డెంటల్, అగ్రికల్చర్, వెటర్నరీ, హార్టికలకల్చర్, లాంటి ఉన్నత చదువులు చదువుకునే 1095 మంది సభ్యుల పిల్లలకు 83లక్షల 86వేల రూపాయలు నగదు ప్రోత్సహాకాలను అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం జనరల్ మెనేజర్ ఎం.రాంరెడ్డి, కార్యవర్గ సభ్యులు, సంఘ సభ్యులు విధ్యార్థులు పాల్గొన్నారు.



## టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో

# మహిళలకు క్రీడా పోటీలు

## బహుమతులు అందజేసిన కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య



**ములుగు, మార్చి 5, ప్రభాతవార్త :**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని టీఎన్జీవోస్ ములుగు జిల్లా అధ్యక్షులు జ్ఞానేశ్వర్ సింగ్, కార్యదర్శి పోలు రాజు ఆధ్వర్యంలో ములుగు జిల్లా కేంద్రంలో మహిళా ఉద్యోగులకు క్రీడా పోటీలు నిర వ్రహించారు. క్రీడా పోటీల్లో గెలుపొందిన మహిళలకు జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య ముఖ్య అతిథిగా హాజరై బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ మహిళా అధ్యక్షురాలు ఎం. చైతన్య, కార్యదర్శి కె. మేఘన, మహిళా ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# రత్నాలకే 'దళిత బంధు'

## పేదోనికి అందని ద్రాక్షలా పథకం

## నేతల అనుచరులకే అమలు

**మహబూబాబాద్, మార్చి05, ప్రభాతవార్త:**




తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన దళితబంధు పథకం దళిత నాయకులే పరిమితమైంది తప్పా సామాన్య దళితులకు అందలేదు. రేక్కాడితో కాని డొక్కాడని దళితులను మరిచి నేతల కనుసైగల్లో వారి అనుచరులకే దళితబంధు అందిందని పలువురు దళితులు వాపోతున్నారు. పెద్ద పెద్ద బంగ్లాలు, కార్లల్లో తెల్లని ఖద్దరు చొక్కాలు వేసుకొని తిరిగే పార్టీ నాయకులకే దళితబందు అమలు చేయడం ఎంటని దళితులు ప్రశ్నిస్తున్నారు. పదవులు అనుభవించే వారకే ఈ దళితబంధు అని పేదోనికి మాత్రం అందని ద్రాక్షలా మిగిలిపోయింది. జిల్లా కేంద్రానికి చెందిన ఒ దళితుడు ధర్మారపు శ్రీను మాట్లాడుతూ.. తాను తమ కులవృత్తి అయిన చెప్పులు కుట్టుకుంటూ ప్రతిరోజు జీవనం సాగిస్తున్నానని రోజుకు 100,200 వస్తే కుటుంబం గడువడం కష్టంగా తయారవుతుందని వాపోయాడు. అసలైన కులవృత్తి చేసుకునే నాలాంటి వారు జిల్లాలో ఎందరో ఉన్నారని వారు గతంలో దళితబంధు ధరఖాస్తు చేసుకున్నప్పటికీ ఏ ఒక్కరికి రాలేదని కేవలం రాజకీయ పలుకుబడి ఉన్న వారికే దళితబంధు వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం మా వృత్తిని గుర్తించి మా లాంటి వారికి దళితబంధు ఇప్పించాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

# బీజేపి పార్టీలో ఉన్నందుకే అభివృద్ధి చేయడం లేదు

## బీజేవైఎమ్ జిల్లా ప్రధానకార్యదర్శి దివాకర్

**నడికూడ, ప్రభాతవార్త:**



నడికూడ మండలం రామక్రిష్టాపూర్ గ్రామంలో 5 వార్డులో డ్రైనేజి నిర్మాణాలు లేక ప్రజలు అవస్థలు పడుతున్నట్టు అదే వార్డుకు చెందని బీజేవైఎమ్ జిల్లా ప్రదానకార్యదర్శి ఎరుకల దివాకర్ తెలిపారు. పార్టీ పరంగా గ్రామ సర్పంచ్ ప్రతిపక్షం చూపిస్తునట్లు ఆయన ఆరోపించారు. డ్రైనేజీలు లేక వార్డు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే డ్రైనేజీ పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. వార్డు దుస్తితిపై ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి దృష్టికి తీసుకెళ్ళినట్లు ఆయన తెలిపారు. ప్రతిపక్షంలో ఉన్నందుకే తమ వార్డులో పనులు చేయడం లేదని ఆరోపిస్తూ వాడలో డ్రైనేజీ నిర్మాణం, సీసీ రోడ్డు నిర్మాణాలు వెంటనే చేపట్టాలని లేని ఎడలా గ్రామంలో ఎమ్మెల్యేను అడ్డుకుంటామని ఆయన స్పష్టం చేశారు. అంతే కాకుండా గ్రామ సమస్యలపై గ్రామపంచాయతీలో గ్రామ సభలు నిర్వహించడం లేదని అన్నారు.